

9వ పేజీలో...


## నేడు జిల్లా పర్యటనకు రానున్న డిప్యూటీ సీఎం


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 16, ఫిబ్రవరి 2025 16 పేజీలు


# ష..గప్‌చుప్..!

## ఎల్ఐసీని నట్టేట ముంచిన వ్యక్తులపై చర్యలు శూన్యం..?

8 లో..

భద్రాచలం, ప్రభాతవార్త : సభ్య సమాజం ఆశ్చర్యానికి గురి చేస్తూ డిటెక్టివ్ సినిమాను మించిన క్రిమినల్ కథకు ఇటు భద్రాచలం ఎల్ఐసీ కార్యాలయం ... అటు బూర్గంపహాడ్ మండలం కేంద్ర బింధువుగా మారింది. గత వారం రోజుల క్రితమే భద్రాచలం ఎల్ఐసీలో కేటుగాళ్ళు అనే శీర్షికతో వార్త కథనాలు వెల్లడించిన సంఘటన పాఠకులకు విధితమే. నాడు వార్త కథనాల ద్వారా వెలుగులోకి తెచ్చిన ప్రతి సంఘటన నేడు సాక్ష్యాధారాలతో రుజువైంది. భద్రాచలం ఎల్ఐసీ బ్రాంచ్ గత నెల రోజుల నుండి పాటిస్తున్న పద్ధతి ఇటు పాలసీదారుల్లోను, ఇటు ఏజెంట్ వ్యవస్థలోను, పోలీసు వ్యవస్థలోను, న్యాయ వ్యవస్థలోను అనేక అనుమానాలకు తావిస్తుంది.

- డిటెక్టివ్ సినిమాను మించిన "క్రైమ్స్"
- ఎల్ఐసీలో అంతా గోప్యమే
- కేటుగాళ్ళను కాపాడుతున్న ఆ ఉద్యోగి ఎవరు?
- ఇప్పటికే రూ.10కోట్లపైనే స్కాం జరిగినట్లుగా ఆరోపణలు
- రికవరీనే ధ్యేయం... చర్యలు శూన్యం... అదే ఎల్ఐసీ శాసనం
- పక్కా ఆధారాలతో దొరికిన కేటుగాళ్ళపై నేటికీ "నో కంప్లైంట్"
- సభ్య సమాజం సిగ్గు పడే సంఘటనకు భద్రాచలం ఎల్ఐసీ కేంద్ర బింధువు
- తక్షణమే న్యాయ విచారణ జరిపాలని పాలసీదారుల డిమాండ్
- ఎల్ఐసీ నమ్మకాన్ని నిలపెట్టుకోవాలని డిమాండ్
- తాను బతికుండగానే చంపేశారు అంటున్న పాలసీదారుడు
- తాను నమ్మిన యజమాని బీమా ప్రీమియం కోసం చంపేశాడని ఆవేదన
- బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన బూర్గంపహాడ్ పోలీసులు



# బీసీలకు అన్యాయం చేస్తే.. సహించేది లేదు

## ఖమ్మం పర్యటనలో ఎమ్మెల్సీ కవిత

ఖమ్మం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఖమ్మం పర్యటన బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపారు. గత కొంత కాలంగా స్థబ్దత ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు ఆ పార్టీ నేతల్లో ఖమ్మం పర్యటనకు వచ్చేసిన కల్వకుంట్ల కవిత పర్యటన ఆ పార్టీలో ఉత్సాహాన్ని నింపారు. శనివారం ఖమ్మంకు చేరుకున్న కవిత ఖమ్మం సబ్ జైలుకు చేరుకొని సబ్ జైలులో ఉన్న బీఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్‌ను పరామర్శించారు. కేసీఆర్ కుటుంబం బీఆర్ఎస్

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఖమ్మం పర్యటన సక్సెస్
- బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్
- సబ్‌జైలులో ఉన్న బీఆర్ఎస్ నేతకు పరామర్శ
- పగడాల నాగరాజు దంపతులను పరామర్శించిన కవిత
- కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ఘాటు వ్యాఖ్యలు

16 లో..






5వ పేజీలో...

# సీసీ కెమెరాల ఏర్పాటుతో.. నేరాలను అరికట్టవచ్చు

## ఎస్పీ రోహిత్‌రాజ్

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:
జిల్లాలోని పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు, కాలనీలు, కమ్యూనిటీలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చునని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా పరిధిలోని పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు, కాలనీలు, ఇండ్ల పరిసరాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

### పీఎం శ్రీ పథకానికి ఎంపికైన

# పాఠశాలల్లో సదుపాయాల కోసం చర్యలు చేపట్టాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

పిఎం శ్రీ పథకానికి ఎంపిక చేసిన పాఠశాలల్లో సదుపాయాలు కల్పన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా శాఖ అధికారులతో పిఎం శ్రీ నిధులు వినియోగం, సమగ్ర శిక్షా నిధులు ఖర్చులు, 10 వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధన, ఆపార్ నమోదు, డిఎస్సీ 2008 అభ్యర్థులకు నియామక పత్రాలు జారీ తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం శ్రీ పథకం క్రింద జిల్లాలోని టీఎస్ ఎంఎస్ మల్హర్, జడ్పిహెచ్ఎస్ టేకుమట్ల, కాళేశ్వరం, గొల్లబుద్దారం, చెల్పూర్, టీఎస్ డబ్ల్యు ఆర్ ఈ ఎస్ చిట్యాల, టిఎస్ ఎంఎస్ ఘన్‌పూర్, ఎంపిపిఎస్ యమన్‌పల్లి పాఠశాలలు ఎంపిక చేసినట్లు తెలిపారు. పిఎం శ్రీలో ఎంపిక చేసిన ఎనిమిది పాఠశాలలకు 73,76,640 రూపాయల నిధులు కాగా ఇప్పటి వరకు 49,29,356 రూపాయలు ఖర్చు చేశారని, మిగిలిన నిధులలో నిర్దేశించిన పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి దశలో మంజూరు చేసిన నిధులు వినియోగం అయితేనే రెండో విడత నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. పిఎం శ్రీ నిధుల పర్యవేక్షణకు ఎం ఈ ఓ లు నోడల్ అధికారులుగా వ్యవహరించాలని, ఆయా పాఠశాలల్లో జరుగుతున్న పనులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు, కంపోస్టు, స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహణ, సోలార్ విద్యుత్తు, గ్రీన్ పాఠశాలలు, ఏకో పార్కు, చారిత్రక ప్రాంతాలకు విద్యార్థులకు విజ్ఞాన, విహార యాత్రలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు వివిధ అంశాలలలో క్రీడలు, వ్యాసరచన వంటి పోటీలు నిర్భహించి బహుమతులు అందచేయాలని సూచించారు. పిఎం శ్రీ నిధులతో చేపట్టిన కార్యక్రమాలతో డాక్యుమెంట్ తయారు చేయాలని అన్నారు. బాలికలకు స్వీయ రక్షణ కార్యక్రమాలు. నిర్భహించాలని, అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో అత్యవసర సేవల ఫోన్ నంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆటలు ఆడించాలని, అందుకు కావాల్సిన మెటీరియల్ అందుబాటులో ఉంచాలని అన్నారు. యు డైస్ నమోదులో జాప్యం జరగొద్దని ఆదేశించారు. ఉన్నతి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. 10 తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలన్నారు. సమయం ఉన్నందున సబ్జెక్టుల్లో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని తెలిపారు. నమూనా పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు పరీక్షలు అంటే భయం పోగొట్టాలని అన్నారు. డిఎస్సి 2008 లో ఎంపికైన అభ్యర్థులు జిల్లాలో 43 మంది ఉన్నారని, వారందరి విద్యార్హతలు పరిశీలించి, ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా పకడ్బందీగా నియామకాలు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల నమోదు ఆపార్ ప్రక్రియ 58 శాతం పూర్తి అయిందని మిగిలిన శాతం పూర్తి చేసిన నూరు శాతం నామోదు పూర్తి చేయాలని ఆదేశించారు. పిఎం శ్రీ క్రింద ఎంపిక చేసిన పాఠశాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పిఎం శ్రీ పథక లక్ష్య సాధనకు కృషి చేయాలని స్పష్టం చేశారు. పథక సమాచారం ఎప్పటికప్పుడు అందించడానికి వీలుగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లతో వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేయాలని డీఈఓకు సూచించారు. పాఠశాలల్లో పచ్చదనం పెంపుకు విరివిగా మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులకు వర్షపు నీరును భూమిలోకి ఇంకింప చేయు కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, ఎఫ్ఏఓ కార్తీక్, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రతీక్షణం సద్వినియోగం చేసుకోవాలి

**- చదువుతోపాటు ఆరోగ్యంపై దృష్టిసారించాలి**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*

పదో తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధతకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, అందుకు అనుగుణంగా చదవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని గీతాంజలి పబ్లిక్ పాఠశాలలో ఎస్సీ, బీసీ, మైనారిటీ వసతి గృహాలకు చెందిన పదవతరగతి విద్యార్థినీ విద్యార్థులకు 2024-25 వార్షిక పరీక్షలపై ప్రేరణ అవగాహన తరగతుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ముఖ్యఅతిథిగా పాల్గొని, విద్యార్థుల్లో ఉత్తేజాన్ని కలిగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా పది పరీక్షలకు 31రోజుల వ్యవధి మాత్రమే ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ సమయాన్ని వృథా చేయొద్దని, ప్రతి క్షణాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఏ, బీ, సీ, డీ విభాగాల వారీగా సిలబస్ ను పూర్తిచేసుకోవాలని, ఇప్పటివరకు నేర్చుకుంది, చదివింది ఒక ఎత్తు అయితే పరీక్షలు పూర్తయ్యేంత వరకు విద్యార్థులు చేసే కృషి చాలా ప్రాధాన్యత కలిగిందన్నారు. ఈ వార్షిక పరీక్షల సన్నద్ధతకు ఆరు సూత్రాలను తప్పనిసరిగా అనుసరించాలని, వాటిలో యాక్షన్ ప్లాన్, స్మార్ట్ వర్క్, ఆరోగ్యం, మంచినిద్ర, సాధన, ప్రేరణ వంటి సూత్రాలను పాటిస్తూ ప్రతి విద్యార్థి పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి, రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్సిడిఓ విక్రమ్, మైనారిటీ సంక్షేమ ప్రిన్సిపాల్స్ కుమారస్వామి, అనిల్, ఎస్సీ, బీసీ వసతి గృహాల అధికారులు, నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

మారుమూల ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజనులకు అనేక అభివృద్ధి పనులు చేయడానికి నిధులు మంజూరు చేయాలని భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ బృందం సభ్యులకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలలోని గిరిజన గ్రామాలలో గిరిజన కుటుంబాలకు మౌలిక వసతులు కల్పన కొరకు అధ్యయనం చేయడానికి వచ్చిన భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ బృందం సభ్యులు తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనుల కుటుంబాలు మరియు గిరిజన పిల్లల కొరకు విద్యా వైద్యం గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు సిఎస్సార్ ద్వారా నిధులు మంజూరు చేయాలని అన్నారు. గిరిజన గ్రామాలలోని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, భద్రాచలం పట్టణంలోని ఏరియా ఆసుపత్రి, ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను సందర్శించడం జరిగిందని బృందం సభ్యులు పిఓ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మరియు బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో పల్లె ప్రకృతి వనం..!

**-జిల్లాలో హట్‌టాపిక్‌గా మారిన వ్యవహారం**

**-ప్రభుత్వ ప్రాపర్టీపైనే కబ్జారాయుళ్ల కన్ను..!**

**-చర్యలు లేకుంటే కలెక్టర్ దృష్టికేనంటు చర్చలు**




*కాటారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

కాటారం మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని లింగయ్యకుంటలో చేపట్టిన పల్లె ప్రకృతి వనం కబ్జా కోరల్లో కొనసాగుతుంది. ఇటీవలి పల్లె ప్రకృతి వనంలో వేపుగా పెరిగిన చెట్లను కబ్జాదారులు నరికివేశారు. దీంతో స్థానిక పంచాయతీ కార్యదర్శి కాటారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పల్లె ప్రకృతి వనం కోసం లింగయ్యకుంటలో ఎనిమిది ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. అప్పటి నుండి కబ్జాదారులు సరైన అదునుకోసం వేచి చూసి ఇటీవలె పల్లె ప్రకృతి వనంలో పెరిగిన చెట్లను ఏకంగా తొలగింపజేశారు. ప్రభుత్వ పరంగా ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనంనే ఏకంగా కబ్జాదారులు కబ్జాలు చేస్తుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏందోనని స్థానికులు చర్చించుకోవడం గమనార్హం. మండల అధికారులు సరైన చర్యలు చేపట్టకపోతే ఇట్టి విషయంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు కొంతమంది సిద్ధం అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి కబ్జాకు యత్నించిన వారు ఎవరో గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే రేగులగూడెంకు చెందిన పల్లె ప్రకృతి వనం కబ్జారాయుళ్ల పాలిట వశం కాకపోదు. కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమాలకు, భూకబ్జాలకు, దౌర్జన్యాలకు నెలవుగా మారిందనే చెప్పుకోవచ్చు. ఈవిషయంపై అధికారులు ఏంత మేరకు స్పందిస్తారో వేచి చూడాలని స్థానికులు చర్చింకుంటున్నారు.



# సంక్షేమ వసతిగృహాలను తనిఖీ చేసిన కలెక్టర్

*మహబూబాబాద్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:*

జిల్లాలోని మహాత్మ జ్యోతిబాపూలే, గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు. వంటగదిని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం స్నాక్స్, చదువు ఎలా ఉందని తెలుసుకున్నారు. గిరిజన సంక్షేమ హాస్టల్‌లో డైనింగ్‌హాల్‌ను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మెనూను



తెలుసుకున్నారు. చేతిపంపు వద్ద అపరిశుభ్రంగా ఉండగా వెంటనే తొలగించాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాల్లో పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేవిధంగా శానిటేషన్ నిర్వహించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు వారిగా ఉత్తమ ఫలితాలు సాదించుటకు కృషిచేయాలన్నారు. వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. కలెక్టర్ వెంట వసతి గృహాల ప్రిన్సిపల్, హాస్టల్ వెల్ఫేర్ అధికారి, సిబ్బంది ఉన్నారు.

# చోరీ కేసును ఛేదించిన పోలీసులు

## - వివరాలు వెల్లడించిన డీఎస్పీ రెహమాన్



*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:* స్కూల్ టీచర్ ఇంట్లో జరిగిన చోరీ కేసును పోలీసులు చేదించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను డీఎస్పి అబ్దుల్ రెహమాన్ వెల్లడించారు. చీలక విద్యావతి అను మహిళ పాయి నగర్‌కాలనీ లక్ష్మీదేవిపల్లి మండల వాసి. ఆమె కోరుకొండ స్కూల్లో టీచర్ చేస్తుంది. ఈ నెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు పనులు ముగించుకొని ఇంటికి తాళం వేసి స్కూల్ కి వెళ్ళింది. తరువాత సాయంత్రం 4.30 గంటలకు తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటికి వేసిన చాళం పగలగొట్టబడి ఉన్నది. ఇంట్లోకి వెళ్లి చూస్తే ఇంట్లో బీరువా తెరవబడి ఉండి అందులో ఉన్నటువంటి బంగారం. సుమారు 11 తులాల బంగారం, వెండి పట్టీలు కనిపించలేదు. అందులో బంగారపు చంద్రహారం(10 గ్రాములు), బంగారు నెక్లెస్ (15 గ్రాములు), బంగారు గాజులు రెండు (24 గ్రాములు), బంగారు గొలుసు (15 గ్రాములు), బంగారు పెద్ద గాజు ఒకటి (14 గ్రాములు), బంగారు కడియం ఒకటి (10 గ్రాములు), బంగారు చెవి దిద్దులు (2 గ్రాములు), వెండి పట్టీలు జత బరువు (3 గ్రాములు) ఉన్నాయి. బంగారు వెండి వస్తువులు మొత్తం విలువ సుమారు మూడు లక్షల రూపాయలు వరకు ఉంటుందని, ఇంట్లో దాచిపెట్టిన బంగారం, వెండి కనిపించకపోయే సరికి 9.2.2023న ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నేరం జరిగిన ప్రదేశంలో డాగ్స్ స్క్వాడ్, క్లూస్ టీమ్ లను పిలిపించి కూడా అక్కడ ఉన్నటువంటి ప్రదేశంలో వేలిముద్రల్ని సేకరించినాడు. సీకరించిన ఆనంతరం గుర్తు తెలియని దొంగ గురించి తెలుసుకొని తెలిసిన వెంటనే వెతకడం ప్రారంభించినాము. ఈ క్రమంలో 15.02.2025వ సాయంత్రం ఇల్లందు రోడ్ వన విహార్ వద్ద ఎస్ఐ వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా అక్కడకు వస్తుండగా అతని చూసి ఆపి చెక్ చేద్దామని ప్రయత్నించే క్రమంలో అతను పారిపోవులకు ప్రయత్నించగా అతని పెట్టుకుని చెక్ చేయగా అతని వద్ద బంగారం వున్నది. వెంటనే ఎస్ఐ ఇద్దరు పంచులను పిలిపించి పంచులసమక్షంలో పంచనామా నిర్వహించగా పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి సిఐ గారికి అప్పగించడం జరిగింది. సిఐ అట్టి కేసులో అతని రిమాండ్‌కు తరలించారు.

## మోడీపై సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యాలు అమానుషం...

*కామేపల్లి. ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :* ప్రధాని నరేంద్ర మోడీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అహంకార పూరితంగా వ్యాఖ్యాలు చేయడం అమానుషమని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకటనారాయణ శనివారం పేర్కొన్నారు. కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి హోదాలో ఉన్న విషయాన్ని మరచిపోయి, ప్రధానిని కన్వర్టెడ్ బీసీ అంటూ అవాకులు, చవాకులు పేలటం సిగ్గుచేటని అన్నారు. గత 3పార్లమెంట్ ఎన్నికలలో ఓడిపోవడం, గత ఢిల్లీ ఎన్నికలలో 3సార్లు సున్నా రావడం జీర్ణించుకోలేక రేవంత్‌రెడ్డి ఇలా మాట్లాడుతున్నాడని, స్వతహాగా బీసీ వర్గానికి చెందిన వ్యక్తిగా ప్రధాని అనేక విషయాలోన్ల చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక పోతుందని తెలిపారు. కేంద్ర మంత్రివర్గంలో 27మంది ఓబీసీలకు, 12మంది ఎస్సీలకు, 8మంది ఎస్టీలకు 5గురు మైనార్టీలకు అవకాశం కల్పించిన ఘనత మోడీదన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నీట్ పరీక్షలలో బీసీలకు 27శాతం రిజర్వేషన్ కల్పించి అనేక మంది బీసీ బిడ్డలు ఉన్నత విద్యాసంస్థల్లో చదువుకోవడానికి ప్రధాని మోడీ కారణమయ్యారని తెలిపారు. బీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించిన ఘనత మోడీదని, ఒకపక్క ప్రధాని ఇలా బీసీల కోసం పని చేసుకుంటూ పోతుంటే... మరో ప్రక్క రేవంత్‌రెడ్డి "కొండను తవ్వి ఎలుకను పట్టిన" చందంగా అట్టహాసంగా సర్వే చేసి బీసీల తక్కువ జనాభాగా చూపుతూ బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దీనిపై పలు బీసీ సంఘాలు కూడా విమర్శలు చేస్తున్నాయని, వాటి నుంచి తప్పించుకునేందుకే ముఖ్యమంత్రి ప్రధాని పై కారు కూతలు కూస్తున్నాడని తెలిపారు.



గత 75సంవత్సరాలలో రాష్ట్రంలో ఒక బీసీని కూడా ముఖ్యమంత్రి చేయని పార్టీ కాంగ్రెస్ పార్టీ, కనీసం నామినేటెడ్ పోస్టులో సైతం బీసీలకు అవకాశం ఇవ్వని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మోడీ 2002లో ముఖ్యమంత్రి అయితే ఆయన కులమైన మోదీ గాంచ్ కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే 1994లో బీసీలోన్ల చేర్చిందని కనీసం అవగాహన లేకుండా మాట్లాడే ముఖ్యమంత్రి మోదీ కులం విషయంలో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె లక్ష్మణ్‌తో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరుతున్నామన్నారు. బీసీ ప్రధానిని తక్కువ చేసి మాట్లాడితే బీసీ సమాజమే రాబోయే రోజుల్లో మీకు తగిన శిక్ష వేస్తుందని వెంకటనారాయణ హెచ్చరించారు.

## గుత్తాకు పితృవియోగం



*తల్లాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు తండ్రి గుత్తా అనంతరామయ్య (90) శనివారం తెల్లవారుజామున జెన్నారంలో మృతిచెందారు. అనంతరామయ్య గ్రామంలో సౌమ్యుడిగా పేరుండగా ఆయన మరణ వార్త తెలియగానే రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, గుత్తాను పరామర్శించారు. ఈ సందర్భంగా తండ్రితో ఉన్న సంబంధాన్ని మంత్రి గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లమల పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మారెళ్ళ లక్ష్మణరావు, కాంట్రాక్టర్ జక్కంపూడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన నాయకులు



*తల్లాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

సివిల్ సప్లై డిటి అక్కిరాజు రంగారావు కుమారుడి వివాహ వేడుకలో హాజరై పలువురు ఆశీర్వదించారు. నూత వధూవరులు సాయి శాంతన్, సింధులను తహశీల్దార్ దొడ్డా పుల్లయ్య, కారుమంచి శ్రీనివాసరావు, గిర్దావర్లు ఆలస్యం మధు, లింగమూర్తి, కిరణ్, ఖాజా మొయినుద్దీన్, మిల్లర్స్ అసోసియేషన్ జవ్వాజి నగేష్, జిల్లా కార్యదర్శి జవ్వాది చిన్ననగేష్, పెద్ద నగేష్, బొజ్జా నరసింహారావు, బండారు నరసింహారావు, దారా విష్ణుమోహన్‌రావు, పసుమర్తి భద్రయ్య, డీలర్లు పూనాటి రామారావు, షరాబు మణికంత, డి.బాబు, వెంకటరెడ్డి, ఎండి.బహదూర్ తదితరులు ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## ఇసుక ట్రాక్టర్‌లు పట్టివేత



*ములకలపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:* అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను మండల పోలీస్‌లు శనివారం పట్టుకున్నారు. మండల పరిధిలోని పాములేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను వాగు వద్ద ఎస్ఐ రాజశేఖర్ స్వాధీన పరచుకున్నారు. అనంతరం ట్రాక్టర్‌లను పోలీస్ స్టేషన్‌కు తరలించి రెండు ట్రాక్టర్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా లూర్దుమాత పుణ్యక్షేత్ర వార్షికోత్సవ వేడుకలు



*తల్లాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

తల్లాడ లూర్దుమాత పుణ్యక్షేత్రం లూర్దు మాత దేవాలయంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13, 14, 15 తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించే వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆఖరి రోజు శనివారం సమిష్టి దివ్య బలి పూజా కార్యక్రమానికి లూర్దుమాత విచారణ గురువులు ఫాదర్ అజయ్‌కు స్వాగతం పలుకుతూ బిషప్ సగిలి ప్రకాష్ తండ్రిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిధ విచారణ నుండి వచ్చిన ఫాదర్స్, కమ్యూనిటీ సిస్టర్లు, పంతులు, సంఘస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*చండూరు రూరల్, 15ఫిబ్రవరి, ప్రభాతవార్త:* మండలంలోని పడమటితాళ్ల గ్రామ పంచాయతీలో గల ప్రాథమిక పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవం శనివారం నిర్వహించారు. విద్యార్థులు ఉపాద్యాయుల పాత్రలో మిగతా విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు గురజాల ధనయ్య, ఉపాద్యాయులు బాలకృష్ణ పాల్గొన్నారు.


**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH)**
**ABR.CF.No: 279 OF 2024**

**Between:-**
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd., Ameerpet Branch, represented by its Foreman/Branch Manager
**... Disputant**
**and**
Mr.P.Yakanna & Others.
**... Opponents**

1.Mr.P. Yakanna, S/o P.Ramulu, DOB: 12.02.1986, Occ:Proprietor, M/s:Prime Enterprises, (Home Loan And Personal Loan), Flat No.4246. Block-4, Wing-3, Janapriya Metropolis, Erragadda, Hyderabad-500018.
2.Mrs.K.Manasa, W/o M.Venu Gopal. DOB:20.06.1989, W/as:Cust.Support Team Lead, Emp.Code:KM17806, Human IT Sol.Pvt Ltd, 5AC-709, 2nd Floor, Parklanding, HRBR Ectension, 2nd Block, Kalyan Nagar, Koramangala, Bangalore, Karnataka-560049. R/o.Flat No.105, Balaji Towers, Aliabad, Shamirpet, Medchal-Malkajgiri Dist-500078.
3.Mr.Badhravathi Kalasegowda Bhagath S/o Kalase Gowda, DOB:08.10.1988, W/as: Business Devp.Manager, Emp.Code:KK16030, Human IT Solutions Pvt Ltd, SAC-709, 2nd Floor, Park Landing, HRBR Ectension, 2nd Block, Kalyan Nagar, Koramangala, Bangalore, Karnataka-560043. R/o Flat No.006, Ground Floor, Landstar Pinnacle, Hiranda Halli Village, Bidarahalli (M), Hobli, Bangalore, Karnataka-560043.
4.Mr.S.Narendra Reddy, S/o S.Ramaswamy Reddy, DOB:31.01.1974, Occ:Proprietor, M/s:Just 4 Men, D.No.2-22-143/1, Shop.No.2, Madhavi Nagar Society, Beside Indian Bank, Kukatpally, Hyderabad-500072. R/o.H.No.2-22-127/1, Flat No.502, Sowmika Heights, Road No.2, Vijaya Nagar Colony, Kukatpally, Hyderabad-500072.
5.Mrs.P.Laxmi, W/o P.Ramulu, DOB: 07.08.1962, Occ:Property Holder, R/o:H.No.10-5-77/1, Near Sai Baba Temple, Mamillagudem, Khammam - 507001.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.5,45,481=00 (Rupees Five Lakhs Forty Five Thousand Four Hundred Eighty One) same is posted to 04-03-2025 to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 03:00 p.m. If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparte.

**// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //**

**R.CHAKARDHAR,**
**Advocate**
**H.No.: 6-1-295/1,**
**Padmarao Nagar,**
**Secunderabad.**

# మీ సేవా కేంద్రాల తనిఖీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఈఎస్‌డీ కమీషనర్, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు, ఈ -డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు, ,టీజీటీఎస్ డీఎం (రఘు)తో కలిసి కొత్తగా ప్రవేశపెట్టిన రేషన్‌కార్డు సేవలు, మీ సేవా సేవల ఎ ని తీ ం ం న ం పరిశీలించడానికి వివిధ మీ సేవా కేంద్రాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. మీ సేవా ఆపరేటర్లందరూ పౌరుల నుంచి నిర్దేశించబడిన ప్రభుత్వ ధరలకు మించి ఎటువంటి అదనపు రుసుములను వసూలు చేయకూడదని, సేవలను అందించేటప్పుడు మర్యాదపూర్వక ప్రవర్తన పౌరులను గౌరవంగా, మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. సున్నితమైన సేవా అనుభవాన్ని నిర్ధారించడానికి ఈ మార్గదర్శకాలను ఖచ్చితంగా అనుసరించాలని ఆదేశించారు. ఎవరైనా పౌరులు సమస్యలను ఎదుర్కొంటే కస్టమర్ కేర్ నెంబర్ 1100కు కాల్ చేయడం ద్వారా ఫిర్యాదును నమోదు చేయవచ్చునని తెలియజేశారు. కొత్త రేషన్ కార్డుల సేవలను నిరంతర ప్రక్రియ, దయ చేసి మాతో సహకరించాలని పౌరులను కోరారు.



# ఆదివాసీలకు పుట్టగొడుగుల పెంపకంపై సీఆర్‌పీఎఫ్ అవగాహన

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలంలోని ఎన్.ఎన్ వ్రరంలో సీఆర్‌పీఎఫ్ 81 బెటాలియన్ కమాండెంట్ మనీష్ కుమార్ మీనా 2024-25 సివిక్ యాక్షన్ ప్రోగ్రాం ప్రారంభించారు. ఈ మేరకు ఉంజుపల్లి జేటీఎఫ్ క్యాంప్‌లో రెండు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను నిర్వహించారు. పుట్టగొడుగుల పెంపకం శిక్షణ వర్క్‌షాప్, ఉంజుపల్లి గ్రామస్థులకు సహకారం అందించారు. గౌరవ అతిధులుగా ఉంజుపల్లి అసిస్టెంట్ కమాండెంట్ ఆర్.ఎస్.తోమర్, పౌర పరిపాలనా రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉంజుపల్లి సర్పంచ్ సతీష్ కుమార్, ఎన్.ప్రసాద్ మరియు ఎన్.స్వాతి (పుట్టగొడుగుల పెంపకం ట్రైనర్, భారత్ ఫౌండేషన్ సొసైటీ) ఉనుపల్లి గ్రామానికి చెందిన పలువురు మహిళలు, పురుషులు పాల్గొన్నారు.






# గురుకులంలో ఘనంగా సంతు సేవాలాల్ జయంతి వేడుకలు

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం గిరిజన గురుకులంలో శనివారం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ముందుగా సంతు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి.పుణ్యవతి మాట్లాడుతూ... శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ బంజారాలకు చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# తునికాకు స్వీకరణ టెండర్లను వెంటనే పిలవాలి

## ప్రూనింగ్ పనులు మొదటి పెట్టాలి -వ్యకాస

చర్ల, ప్రభాతవార్త :



తునికాకు సేకరణ టెండర్లు వెంటనే పిలిచి ప్రూనింగ్ పనులు వెంటనే మొదలుపెట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందెల చంటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చర్ల మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ,గిరిజన సంఘాల ఆధ్వర్యంలో తునికాకు కొమ్మ కొట్టే పనులు వెంటనే ప్రారంభించాలని చర్ల ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్‌కు మెమోరాండం అందింఆరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో రెండో పంటగా ఉన్న తునికాకు సేకరణ ద్వారా గిరిజన,గిరిజనేతర ప్రజలు ఉపాధి పొందుతున్నారన్నారుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫారెస్ట్ అధికారులు టెండర్లు నిర్వహించడంలో, కొమ్మ కొట్టు పనులు చేపట్టడంలో జాప్యం చేస్తున్నారని విమర్శించారు , సకాలంలో కొమ్మ కొట్టు పనులు ప్రారంభించాలని లేనియెడల తునికాకు దిగుబడి తగ్గుతుందని ఏజెన్సీ ప్రాంతంలో తునికాకు పంటకు ఆధారపడినటువంటి కూలి బతుకులు బతుకుతూ ఎంతోమంది ఉన్నారని 2019 నుండి2023 వరకు తునికాకు పెండింగ్ బోనస్ బిల్లులు అవకతవకలు జరిగి అర్హులైనటువంటి వాళ్లకు అందలేదని దీనివలన చాలామంది అర్హులైన వాళ్లకు నష్టం జరిగిందని భవిష్యత్తులో అటువంటి అవకతవకలు జరగకుండా చూడాలని పెరుగుతున్న టువంటి ధరలకు అనుగుణంగా తునికాకు కట్ట రేటు పెంచాలని డిమాండ్ చేశారు ,ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు మచ్చ రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు ఊడుగుల షారోను,మండల నాయకులు దొడ్డి హరి నాగ వర్మ, గిరిజనసంఘం నాయకురాలు వరదల వరలక్ష్మి,ఐద్వా మండలకార్యదర్శి పొడుపు గంటి సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మూడు పూరిల్లు దగ్ధం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పెద్ద నల్లబెల్లి గ్రామంలో విద్యుత్ సర్క్యూట్ తో శనివారం మూడు పురిల్లుదగ్ధమయ్యాయి పెద్ద నల్లబెల్లి గ్రామానికి చెందిన కనితి నాగమణి బుక్యా లక్ష్మయ్య కవిరెడ్డి వెంకన్న లకు చెందిన పూరిల్లు విద్యుత్ సర్కిల్ సర్క్యూట్ సంభవించి వ ం ం ట ల ం చెలరేగడంతో అగ్ని ప్రమాదం సంభవించి పూర్తిగా దగ్ధమయ్యాయి లక్షలాది రూపాయలు ఆస్తి నష్టం సంభవించింది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా ... అగ్ని ప్రమాద విషయమై భద్రాచలం ఫైర్ స్టేషన్కు సమాచారం అందించగా అగ్నిమాపక శకటం వచ్చి మంటలను అదుపు చేసింది ఈ అగ్ని ప్రమాదంలో మూడు పూరీలకు చెందిన కుటుంబాలు రోడ్డున పడ్డాయి సర్వం కాళీ బూడిదయింది ఇంట్లో ఉన్న వస్తువులు దుస్తులు వంట సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి బాధ్యత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని ప్రభుత్వపరంగా వచ్చే ఆర్థిక సహాయాన్ని త్వరత గతిన



అందేలా చర్యలు చేపడుతామని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ తెలిపారు.

# 28న జరిగే జాతీయ స్థాయి సదస్సు కరపత్రం ఆవిష్కరణ

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి పాసిస్టు, కార్పొరేటు మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం కోసం పోరాడుదాం అని పిలుపునిస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28న ఢిల్లీలో జాతీయస్థాయి సదస్సు జరగనుందని, సదస్సులో రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కెచ్చెల రంగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, జిల్లా నాయకురాలు కల్పన, డివిజన్ నాయకులు దాసరి సాయన్న, మునిగల శివ, పాలెం సుక్కయ్య, సిమిడి సుజాత,పాయం రమేష్, రాందాస్, భాస్కరు, కుమారి, షకీరా తదితరులు పాల్గొన్నారు.



# అగ్నిబాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్ద నల్లబెల్లి గ్రామంలో మూడు ఇండ్లు అగ్ని ప్రమాదానికి పూర్తిగా నష్టపోవడంతో ఆ కుటుంబాలకు పీవీ చారిటబుల్ ట్రస్ట్ విజయవాడ వాస్తవ్యులు తక్షణ సాయం కింద రూ.10వేలను అందజేశారు. అట్టి నగదును దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్ చేతులు మీదుగా శనివారం అందచేశారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా, మండల ఉపాధ్యక్షులు, తెల్లం హరికృష్ణ, మాజీ సర్పంచ్ మట్టా శివాజీ మండల యూత్ ప్రెసిడెంట్ సిద్ది ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమేరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు

**- కాలనీలు, వ్యాపార సముదాయాలు, కమ్యూనిటీలలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలి**

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**



*కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*

జిల్లాలోని పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు, కాలనీలు, కమ్యూనిటీలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చునని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా పరిధిలోని పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు, కాలనీలు, ఇండ్ల పరిసరాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. దొంగతనాల నివారణకు, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లాలోని ప్రధాన రహదారులు, ముఖ్యమైన ప్రదేశాలలో కెమెరాలను ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు పరిశ్రమల యాజమాన్యాలు, వ్యాపారస్తులు, అన్ని వర్గాల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో నమోదైన చాలా కేసులలో సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు, కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని అన్నారు. కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ తాము నివసించే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# వ్యవసాయ కార్యక్రమాలు నిర్వహించడం రైతులకు ఎంతో లాభం

**- కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్స్**

**- ఆకాశవాణిలో ఘనంగా రేడియో కిసాన్ దివాస్**





*కొత్తగూడెం, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*

ఆకాశవాణి ద్వారా రైతులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో లాభదాయకమని, రేడియో ద్వారా ప్రసారం చేస్తున్న వ్యవసాయ కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగ పడుతున్నాయని కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ వి.లక్ష్మీనారాయణమ్మ, వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.రవికుమార్ అన్నారు. శనివారం ఆకాశవాణి కిసాన్ దివస్ సందర్భంగా కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రంలో ఘనంగా కిసాన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రం ప్రోగ్రాం హెడ్ బైరి శ్రీనివాసన్ అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో వారు మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా రేడియో ద్వారా రైతులకు అందిస్తున్న వ్యవసాయ కార్యక్రమాల ద్వారా రైతుల్లో ఆసక్తిని, చైతన్యాన్ని కలిగిస్తున్న ఆకాశవాణి కి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని రైతు ఉపయోగ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. రేడియో ద్వారా ప్రసారమవుతున్న కార్యక్రమాల వలన వ్యవసాయంలో వస్తున్న మార్పులు, సాంకేతిక పద్ధతులను వివరించడం ద్వారా పంటల సరళిలో మార్పు వచ్చిందని, అధిక పంటలు దిగుబడులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం బర్డ్ ఫ్లూ ప్రబలుతున్న నేపథ్యంలో కోళ్ల పెంపకం దారులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని, ఈ వ్యాధికి టీకా లేదని తెలిపారు. ముందస్తు చర్యలు, ఫామ్ లను శుభ్రంగా ఉంచుకోవడం వలన వ్యాధిని దూరంగా ఉంచవచ్చునని తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే కోళ్ల పెంపకం దారులు నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కిసాన్ దివాస్ పురస్కరించుకొని పలువురు అభ్యుదయ రైతులను ఆకాశవాణి ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికుడు, మొక్కల పెంపకం దారుడు నూర్వి రాజశేఖర్, కెవికె శాస్త్రవేత్త డాక్టర్ వి. చైతన్య, కొత్తగూడెం పశువైద్యాధికారి డాక్టర్ జి. ఆనందరావు, కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రం ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ కొలిపాక శంకరరావు, ప్రోగ్రామ్స్, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలతో జీవితం అంధకారం

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి**





*కొత్తగూడెం లీగల్, - ప్రభాతవార్త:*

మత్తు పదార్థాల వినియోగంతో జీవితం అంధకారం అవుతుందని, డ్రగ్స్, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. స్థానిక ధన్వంతరీ ఫార్మసీ కళాశాలలో శనివారం జరిగిన న్యాయ చైతన్య కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. యువతకు బాధ కలిగినప్పుడు మత్తు పదార్థాలకు అలవాటు పడి దాన్ని వ్యసనంగా మార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవితం గడపాలని సూచించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ కలిగి చెడు అలవాట్లకు లోను కాకుండా ఉండాలని, ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తమరావు, డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, కళాశాల ప్రిన్సిపల్స్ రామకోటేశ్వరరావు, నాగరాజు సుజాతనగర్ ఎస్సై రమాదేవి , షీ టీమ్ ఎస్ఐ పి.రమాదేవి, న్యాయవాది మెందు రాజమల్లు కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్

*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*



జాతీయస్థాయిలో ఈ నెల 9వ తేదీన జరిగిన 38వ జాతీయ క్రీడా పోటీల్లో ఉత్తరఖండ్ రాష్ట్రం దేహారడూన్‌లో జరిగిన 400 రిలే అథ్లెటిక్స్ విభాగంలో మన జిల్లాకు చెందిన ఎం.సింధు కాంస్య పతకం సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో ఘనంగా సన్మానించారు. జిల్లా క్రీడలకు గుర్తింపు తెచ్చినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేసి రూ.25 వేలు చెక్కును ఇచ్చి అభినందించారు. మాలోత్ సింధు, కోచ్ నరేష్, పేరెంట్స్ మాలోత్ లక్ష్మణ్‌కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీవైఎస్వో పరంధామరెడ్డి, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహిధర్, జాయింట్ సెక్రటరీ మల్లికార్జున్, డిస్ట్రిక్ట్ ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ మహిదర్, జాయింట్ సెక్రటరీ మల్లికార్జున్, డిస్ట్రిక్ట్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ యుగంధర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, న్యూ స్టార్ క్లబ్ ప్రెసిడెంట్ సీనియర్ ప్లేయర్ ఎండీ జాబ్జి, తిరుమలరావు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## సగర శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేయండి

*చుంచుపల్లి, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*



నాగర్‌కర్నూల్ జిల్లాలో ఈ నెల 16వ తేదీన తలపెట్టిన సగర శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కులములో లేని ఐక్యతతో భగీరథ ప్రయత్నం చేసే సమయం ఆసన్నమైందని యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్, సగర జాతి ముద్దు బిడ్డ గుంటి కుమారస్వామి సగర అన్నారు. రాజకీయంగా ఎదగాలన్నా భావితరాలు బాగుపడాలన్నా మన డిమాండ్లను సాధించుకోవాలన్నా అతి ముఖ్యమైన వేదిక మన సగర శంఖారావం బహిరంగ సభను ప్రతీ ఒక్క సగరుడు తరలి రావాలని అన్నారు. ఈ శంఖారావంకు మన భద్రాద్రి కొత్తగూడెం నుంచి అధిక సంఖ్యలో సగరులు పాల్గొని మన ఉనికిని చాటుకొని బీసీ డీ, బీసీ ఏలోకి మార్చాలని, మనకి సగర ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని, మన హక్కులు పొందే వరకు పోరటం చేయాలని పిలుపునిచ్చారు.

## డీఎస్సీ 2008 అభ్యర్థులకు కౌన్సెలింగ్



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*

జిల్లాలోని భద్రాచలం ఐటీడీఏలో ఉద్యోగం పొందబోతున్న డీఎస్సీ 2008 అభ్యర్థులకు కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా టీఎస్‌టీటీఎఫ్ నాయకులు పాల్గొని సలహాలు, సూచనలు చేశారు. నూతనంగా ఉద్యోగంలో చేరబోతున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్, జిల్లా అధ్యక్షులు భూక్యా మోహన్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ చౌహాన్, జిల్లా ఉపాధ్యక్షులు వీరభద్రు నాయక్, జిల్లా నాయకులు బాణోత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుక...

*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండల పరిధి పాండురంగాపురంలో సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ గారి 286వ జయంతి వేడుక జరిగింది, ఈ కార్యక్రమం సేవాలాల్ సేన నాయకులు అంగోత్ నగేష్, ఇస్లావత్ బాలు, గుగులోత్ భద్రు, బానోత్ భరత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంకు అతిధిగా గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్,( ట్రైబల్ వెల్ఫేర్ ) టీఎస్ టి డబ్ల్యూ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర కార్యదర్శి రాములు నాయక్, హిరణ్ గాంధీ భూక్య హాజరైనారు, ఈ సందర్భంలో సేవాలాల్ చిత్ర పటానికి పూలమాల వేసి, అనంతరం మహా బోగ్ కార్యక్రమం నిర్వహించారు, ఈ పూజ కార్యక్రమం గోర్ శిక్వాడి రాష్ట్ర నాయకులు బానోత్ భోజ్య నాయక్ నిర్వహించారు, మహాత్మా గాంధీ కంటే ముందే అహింస, సత్యం పలకటం, గో సంరక్షణ, మత మార్పిడి చేయకుడదని, మందు. మాంసానికి దూరంగా ఉండాలని చెప్పిన మహానీయుడు సేవాలాల్ మహారాజ్ అనీ రమేష్ రాథోడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగోత్ నగేష్ అమ్మ మంగమ్మ జ్ఞాపకార్థం వాలీబాల్ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ ధర్మాసోత్, వెంకట్ బానోత్, మంగీలాల్ డిఈ కేటీపియస్, లక్ష్మోజీ, ఇస్లావత్ దేవి మాజీ సర్పంచ్ ,ఈశ్వర్ నాయక్, జబరులాల్, పంతులు, హరిలాల్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని దమ్మపేట సెంటర్‌లో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని బీజేపీ గిరిజన మోర్చ నాయకుడు భట్టు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి బీజేపీ గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్ పూల మాలవేసి కొబ్బరికాయలు కొట్టి ఆ మహనీయుడి సేవలను ఉద్యమాల చరిత్ర ను గుర్తు చేసుకున్నారు. అనంతరం ప్రశాంత్ నాయక్ మాట్లాడుతూ... సుమారు మూడు శతాబ్దాల క్రితమే అమాయక బంజారాల కోసం గిరిజనుల కోసం బలహీన వర్గాల కోసం విదేశీయులతో వీరోచితంగా పోరాడిన మహానుభావుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. ఆ రోజుల్లోనే విదేశీయులు మన దేశం మీద పెత్తనం కోసం కులాల చిచ్చు పెట్టి మతమార్పిడులకు పాల్పడుతుంటే మతమార్పిడులకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ అని విదేశీయులు



చేసిన కుట్రలను భగ్నం చేస్తూ మన దేశ ప్రజలను చైతన్యం చేసిన గొప్ప నేత సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. ముఖ్యంగా బంజారా జాతికి దైవ స్వరూపుడు వారి కోసం మరియు సామాన్య ప్రజల కోసం అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ వారిని ఆర్థికంగా రాజకీయంగా చైతన్య పరుస్తూ ఆంగ్లేయుల మీద అనేక పోరాటాలు చేసిన చరిత్ర శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ది అని అన్నారు బంజారాల ఆరాధ్య దైవం అయిన శ్రీ సంత్ సేవాలాల్ జయంతి న ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని అదేవిధంగా అసెంబ్లీలో మరియు పార్లమెంట్ భవనంలో శ్రీ సంత్ సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ఈ దేశ ప్రజల్లో ఎంతో చైతన్యం కలిగించిన సంత్ సేవాలాల్ మహారాజ్ గారి చరిత్ర అన్ని రాష్ట్రాలలోని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని అన్నారు ఈ కార్యక్రమంలో అజ్మీరా రాము నాయక్, గుగులోత్ వెంకట్ నాయక్, గుగులోత్ కిరణ్ నాయక్, గుగులోత్ వీరన్న నాయక్, వాంకుడోత్ ధనుష్ నాయక్, గుగులోత్ రావేందర్ నాయక్, భట్టు అశోక్ నాయక్, భట్టు అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

## - భూక్యా రమేష్ డిమాండ్

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలి. కనీస వేతనం 26,000, ఈఎస్ఐ అమలు చేయాలని నాయకులు భూక్యా రమేష్ డిమాండ్ చేశారు. నేడు శనివారం జరిగిన సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల్లో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం( ఎస్సీ కేఎస్) ఆధ్వర్యంలో సమావేశాలు సభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు భూక్యా రమేష్ మాట్లాడుతూ... సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిపోయినప్పటికీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. వేతనాలు పెంచకపోవడం వల్ల ధరలు అధికంగా ఉండటం వల్ల కాంట్రాక్టు కార్మికుల కుటుంబాల పోషణ అస్తవ్యస్తంగా ఉందని



ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి పర్మనెంట్ కార్మికులు ఎన్ని గంటలు పనిచేస్తున్నారో అదే గంటల పని కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తుంటే వారికి తగినంత జీతాలు ఇవ్వకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ,సింగరేణి యాజమాన్యం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకే గమ్యం ఒకే కుటుంబం అంటూ ప్రకటనలు చేస్తూ సింగరేణి సంస్థ అంతా ఒకే కుటుంబం నినాదాలకే పరిమితమయ్యారే తప్ప వారి వేతనాలు విషయంలో శ్రమ చేసే విషయంలో ఒకే పద్ధతి ఎందుకు పాటించడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి శ్రమను గౌరవించి, సింగరేణి లాభాల్లో అత్యధిక భాగం శ్రమ ఉన్నటువంటి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని ఈఎస్ఐ సౌకర్యం ఉండాలని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బ్రాంచ్ అధ్యక్షులు శ్యాం కుమార్, గూగులోత్ సక్రాం, భాస్కర్, సంజీవరావు, బాలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*

లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద మహవీర్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు ఘనంగ నిర్వహించిన అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయవాది, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ మాట్లాడుతూ... లంబాడిల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయం మహనియుడి 286వ జయంతి సందర్భంగా సేవాలల్ ఆశయాల సాధన కోసం



ముందుకు సాగాలని జాతి హక్కుల కోసం, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి బంజారా బిడ్డ కృషిచేసి వాటిని భావితరాలకు అంధించాలని, అందుకోసం జాతిని ఐక్యతకు కృషి చేయాలని గోర్ బోలిని ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని సంస్కృతి సంప్రదాయ పరిరక్షణ ప్రభుత్వం చేయూతనియాలని ప్రతి నియోజకవర్గాల్లో సేవాలాల్ బంజార భవనాలు నిర్మించాలని ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఏర్పాటు చేసి ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగ నియమకాలు స్థానిక గిరిజనులతోనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు నూనవత్ బాలాజీ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ నాయక్, ప్రధాన కార్యదర్శులు పూర్ణచంద్ర నాయక్, నవీన్ నాయక్, భాస్కర్ నాయక్, శ్రీనివాస నాయక్, గాంధీ, తదితరులు పాల్గొన్నారు




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

# ఎమ్మెల్సీ కవితతో కలిసి మొక్కలు నాటిన విశ్వామిత్ర

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*




పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిరంజీవి మూడు విశ్వామిత్ర చౌహాన్ శనివారం బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఖమ్మం విచ్చేసిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కల్వకుంట్ల కవితతో కలిసి ఖమ్మంలో గల పాండురంగాపురం సేవాలాల్ మందిరంలో తైవాన్ మామిడి మొక్కను నాటారు. ఈ సందర్భంగా చిన్నారిని ఎమ్మెల్సీ కవిత అభినందించారు. మొక్కలు నాటిన వారిలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు మదన్ లాల్ హరిప్రియ నాయక్ రాష్ట్ర నాయకులు దిండిగల రాజేందర్ లింగాల కమల్ రాజు తదితరులు ఉన్నారు

# రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ, ప్రజలు సహకరించాలి

## - ఈడీఎం సైదేశ్వర రావు





*కొత్తగూడెం, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*

కొత్త రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ అని ప్రజలు సహకరించాలని ఈడీఎం సైదేశ్వర రావు అన్నారు. ఈఎస్డి కమిషనర్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు కొత్తగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డ్ సేవ, మీ సేవ కేంద్రాల పనితీరును పరిశీలించడానికి శనివారం ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు, టీజీటీఎస్ డి ఎం రఘు పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మీసేవ ఆపరేటర్లందరూ వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వచ్చే ప్రజల వద్ద నుండి అదనపు రుసుములు వసూలు చేయకూడదని, మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలని సూచించారు. ఎవరైనా నిర్ణీత రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మీసేవ కేంద్రాలలో ఏదైనా సమస్యలు ఎదుర్కొన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1100 కి ఫోన్ చేయడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వారు మీ సేవ కేంద్రాల్లో ప్రజలతో కొత్త రేషన్ కార్డులు మరియు రేషన్ కార్డుల్లో సవరణలు నిరంతర ప్రక్రియ అని అందరూ సహకరించాలని కోరారు.



# కమ్మలకు కాపుగాస్తున్న వైరా సీఐ

**బాధితులను బెదిరించిన ఏ ఎస్సై లక్ష్మణ్ చౌదరి ,సీఐ..**

**న్యాయం చెయ్యాలని బాధితులు పోలీస్ స్టేషన్ ముందు బైఠాయింపు.**

చింతకాని.. ప్రభాతవార్త

చింతకాని పోలీస్ స్టేషన్ ను తన సొంత ఇల్లు గా మార్చుకొని తనకు ఇష్టం వచ్చినట్లు నిందితులను వెనకేసుకొనుస్తూ అగ్రవర్ణాలకు ఊడిగం చేస్తూ.. కమ్మ కులస్తులకు కాపలాధారిగా పనిచేస్తున్నా వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని బిఎస్పి జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి. నాగేశ్వరావు డిమాండ్ చేశారు గత ఐదు రోజులు క్రితం నాగులవంచ గ్రామంలో పెట్రోల్ బంక్ లో జరిగిన చిన్న ఘర్షణలో వారిపై కఠినమైన సెక్షనులు సంబంధించిన కేసులు నమోదు చేయడమే కాకుండా వారి మోటార్ సైకిళ్లను సీజ్ చేసి వాళ్ళను గత వారం రోజుల నుండి పోలీస్ స్టేషన్లో ఉంచి థర్డ్ డిగ్రీ ప్రయోగించి చితకబాదటం ఏంటని వారు మండిపడ్డారు అంతేకాకుండా ఇదే స్టేషన్లో ఏఎస్ఐగా పనిచేస్తున్న లక్ష్మణ్ చౌదరి అనే ఏఎస్ఐ కూడా తమ సామాజిక వర్గానికి సపోర్ట్ చేస్తూ తప్పుడు కేసులు బనాయిస్తూ దళితుల్ని చిన్నచూపు చూస్తున్నారని అసభ్య పదజాలాలతో తిడుతున్నాడని బాధితులు తెలిపారు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సొంత నియోజకవర్గంలో మాదిగలను చిన్న చూపు చూస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నానన్నారు ఎటువంటి తప్పు చేయని వారిని చితకబాదిన సీఐ వెంటనే విధులు నుండి తొలగించాలని వారు హెచ్చరించారు ఈ రాష్ట్రాన్ని పాలించే ఉప ముఖ్యమంత్రి తన తన సొంత నియోజకవర్గంలో ఇలాంటి అక్రమ కేసులు బనాయించే వారికి సపోర్టుగా చేస్తున్న బట్టి విక్రమార్క తన పదవికి రాజీనామా చేయాలని వారు పేర్కొన్నారు సొంత నియోజకవర్గాములోనే మాదిగల కి ఇంత అన్యాయం జరిగితే రాష్ట్రాన్ని ఏం కాపాడతాడని వారు ఎద్దేవా చేశారు మాకు రక్షణ ఎక్కడ.? చట్టాలు లేవా అని బాధితులు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగినరు ఒక ఎస్సీ దళిత కుటుంబానికి సంబంధించినటువంటి వ్యక్తి ని



దారుణంగా ఒక సీఐ కొట్టడం సిగ్గుచేటని కాపాడాల్సిన పోలీస్ లే ప్రజల్ని ఇలా స్టేషన్ కు పిలిచి కొట్టడం ఎంతవరకు న్యాయమని ఇప్పటికైనా ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని లేని పక్షాన తక్షణమే కమ్మల సపోర్టుగా ఉన్న సిఐను రిమూవ్ చేయాలని వారు కోరారు బాధితులకు న్యాయం జరిగేంతవరకు బాధితుల పక్షాన బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటదని ఉన్నారు ఈ కార్యక్రమంలో బాధితులతో పాటు బీఎస్పీ మధిర నియోజకవర్గం ఇంచార్జి దారేల్లి రమేష్,నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయ్ చింతకాని మండల అధ్యక్షుడు ఉసికల నవీన్ నియోజకవర్గ సీనియర్ నాయకులు రమేష్ బంధం వంశీ కార్తీక్ పాల్గొన్నారు

# సేవాలాల్ జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలి

బోనకల్. ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా జరపాలన్న పిలుపుతో స్థానిక మండల రెవెన్యూ అధికారి అనిశెట్టి పున్నం చందర్ ఆధ్వర్యంలో రైతు వేదిక ప్రాంగణంలో జయంతి ఉత్సవాలతోపాటు, భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రూరావత్ రమాదేవి, ఆర్ ఐ గుగులోతు లక్ష్మణ్, ఎంఈఓ దామల పుల్లయ్య, బంజారా నాయకులు బీపీ నాయక్, పంతు, బానోతు కొండ, గుగులోత్ రామకృష్ణ, కస్తూరిబా ప్రిన్సిపాల్ సక్కుబాయి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో, ఎంపీడీవో తదితర అధికారులు మాట్లాడుతూ



సేవాలాల్ మహారాజ్ మహోన్నత వ్యక్తి అని వారి జీవితాన్ని ప్రేరణగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. బీపీ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ జయంతి నీ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడానికి హర్షం వ్యక్తం చేస్తూ, గిరిజన నాయకులతో కలిసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు. బంజారాలకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో మహారాజ్ ఆలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన బంజారా వేషధారణను తెలంగాణ సాంస్కృతిక ఆస్తిగా పరిగణించి ప్రభుత్వమే అందరికీ అందుబాటులో ఉండే విధంగా వస్త్రాలను తయారు చేసి అందించాలని, సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాల్లో తీసుకురావాలని, సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలను జయంతి సందర్భంగా అందరికీ అందించాలనే ప్రధాన ఆకాంక్షలను ప్రభుత్వం ముందు ఉంచారు. పార్టీలకతీతంగా బంజారా నాయకులందరూ బంజారాల ఐక్యతకు, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలను కాపాడడం కోసం ఏకమవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేణు, రమేష్ నాయక్, సైదా, జరపలా శివకృష్ణ,భూక్య కృష్ణ, రుప్లా నాయక్, నాగేశ్వరరావు, గోపి నాయక్, శ్రీను, జై సేవాలాల్ యూత్ సభ్యులు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు

ముదిగొండ ప్రభాతవార్త

ఫిబ్రవరి 15.ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ మాట్లాడుతూ బంజారాల్లో సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, దేశభక్తిని నింపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని వీరుడిగా, సంఘసంస్కర్తగా, దార్శనికుడిగా, వైతాళికుడిగా ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయిన సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి పూలు వేసి,కొబ్బరి కాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు అనంతరం తహశీల్దార్ స్వయంగా బంజారా మహిళలతో కూర్చుని రొట్టెలు చేసి ప్రసాదాన్ని స్వయంగా తయారు చేసారు అనంతరం సేవాలాల్ మహరాజ్ కి



నైవేద్యం సమర్పించి బంజారా పెద్దలు ప్రతి ఒకరికి ఆ ప్రసాదాన్ని అందించారు అలాగే బంజారా నాయకులు పెద్దలు సేవాలాల్ మహరాజ్ గుడి కట్టడానికి స్థలం కేటాయించామని తహశీల్దార్ ని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సై అనంత రాములు, నాయబ్ తహశీల్దార్ ఉసికల ఉపేందర్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్,వహీదా సుల్తానా, రెవిన్యూ సిబ్బంది మరియు విద్యుత్ శాఖ ఏడీ రామకృష్ణ, ఏఈ నారాయణ,ఉపాధ్యాయులు కిషన్, మల్లా,రవి,రాములు, హత్యా,వీరన్న,నిర్మల, బంజారా పెద్దలు రాము, రామ్ కోటి,శ్రీను,పరశురామ్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

చింతపల్లి,15ఫిబ్రవరి,ప్రభాతవార్త:

దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి బాబా దేవాలయంలో స్వామివారిని శనివారం కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



మధిర ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ వారి 286వ జయంతి వేడుకలను మధిర బంజారా కాలనీలో శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ జయంతిని పురస్కరించుకొని, బంజారా కాలనీలోని తండాలో భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారాల పూజారి బాబ్లా మాట్లాడుతూ,దేశంలో బంజారాల స్థితిగతులను మెరుగుపరచడానికి, నీటి ప్రవాహాలకు దగ్గరలో తాండాలను నిర్మించుకుని ఉండమని సేవాలాల్ ఆదేశించారు. తాను దేశసంచారం చేస్తూ గిరిజనులను చైతన్యపరిచిన మహానుభావుడు సేవాలాల్ అన్నారు. గిరిజనులకు మత్తుమందు, ధూమపానం శాపమని ఉద్బోధించిన తాత్వికుడు మనసేవాలాల్. అన్నారు. బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు కంకణం కట్టుకున్న ఆయన దేవతలకు బలులు ఇవ్వడం నిషేధమని ప్రచారం నిర్వహించారన్నారు. అందుకే ఆయనను బంజారాలుఅవతార పురుషుడిగా, భావిస్తారాన్నారు. సేవాలాల్ మహారాజు. తన ఉపదేశాలను,తాను ముందుగా ఆచరించి చూపిన గొప్ప తత్వవేత్త అన్నారు. తండా పూజారి బాబ్లా నాయక్, బాణావత్ రమణా నాయక్, ధీరావత్ మాధవి, కోటియా నాయక్,శ్రీను, కృష్ణ, కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంతరావు, అద్దంకి రవికుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు,డాక్టర్ మల్లికార్జునరావు తదితరులు పూజలలో పాల్గొన్నారు.

## నేడు మధిరలో డిప్యూటీ సీఎం పర్యటన

మధిర ఫిబ్రవరి 15 ప్రభాతవార్త



మ్తధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రేపు నియోజకవర్గం లో పర్యటించనున్నారు. ముదిగొండ మండలంలో లక్ష్మీపురం, గంధసిరి, బాణాపురం గ్రామాలలో పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. అనంతరం మధిర మండల కేంద్రంలో ప్రైవేటు ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలను ప్రారంభించనున్నారు. అనంతరం పార్టీ శ్రేణులతో సమావేశం అవుతారు. ఆ తర్వాత పట్టణంలోని పివిఆర్ కళ్యాణమండపంలో వివాహ వేడుకలు పాల్గొని తిరిగి ఖమ్మం బయలుదేరి వెళ్తారు. రాత్రి ఖమ్మంలో బస చేసి సోమవారం ఉదయం తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్లనున్నట్లు డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

## ఇన్చార్జి జడ్జిగా బాధ్యతలు



మధిర ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఇన్చార్జి మధిర జూనియర్ సివిల్ జడ్జిగా ఖమ్మం ఎక్సైజ్ జడ్జి శాంతి లత శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న టి కార్తీక్ రెడ్డి శిక్షణ నిమిత్తం వెళుతు న్నట్లు కోర్టు వర్గాలు తెలిపాయి. ఇన్చార్జి జడ్జిగా బాధ్యతలు చేపట్టిన జడ్జి శాంతి లతను బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఘనంగా సన్మానించారు.

# ష్.... గప్‌చుప్ ...!

**-డిటెక్టివ్ సినిమాను మించిన "క్రైమ్స్"**
**-ఎల్ఐసీలో అంతా గోప్యమే**
**-ఎల్ఐసీను నట్టేటా ముంచిన వ్యక్తులపై చర్యలు శూన్యం..?**
**-కేటుగాళ్ళును కాపాడుతున్న ఆ సంస్థ ఉద్యోగి ఎవరు ..?**
**-ఇప్పటికే రూ.10కోట్లపైనే స్కాం జరిగినట్లుగా ఆరోపణలు**
**-రికవరీనే ధ్యేయం ... చర్యలు శూన్యం ... అదే ఎల్ఐసీ శాసనం**
**-పక్క ఆధారాలతో దొరికిన కేటుగాళ్ళుపై నేటికి "నో కంప్లైంట్"**
**-సర్వ సమాజం సిగ్గు పడే సంఘటనకు భద్రాచలం ఎల్ఐసీ కేంద్ర బిందువు**
**-తక్షణమే న్యాయ విచారణ జరిపాలని పాలసీదారుల డిమాండ్**
**-ఇటు ఏజెంట్లకు, అటు పాలసీదారులకు నమ్మకాన్ని ఎల్ఐసీ నిలపెట్టుకోవాలని డిమాండ్**
**-నేను బతికుండగానే చంపేశారు అంటున్న పాలసీదారుడు**
**-నేను నమ్మిన యజమాని భీమా ప్రీమియం కోసం చంపేశాడని ఆవేదన**
**-బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్న బూర్గంపహాడ్ పోలీస్**

భద్రాచలం, ప్రభాతవార్త :

సభ్య సమాజం ఆశ్చర్యానికి గురి చేస్తూ డిటెక్టివ్ సినిమాను మించిన క్రిమినల్ కథకు ఇటు భద్రాచలం ఎల్ఐసీ కార్యాలయం ... అటు బూర్గంపహాడ్ మండలం కేంద్ర బిందువుగా మారింది. గత వారం రోజుల క్రితమే భద్రాచలం ఎల్ఐసీలో కేటుగాళ్ళు అనే శీర్షికతో వార్త కథనాలు వెల్లడించిన సంఘటన పాఠకులకు విధితమే. నాడు వార్త కథనాల ద్వారా వెలుగులోకి తెచ్చిన ప్రతి సంఘటన నేడు సాక్షాధారాలతో రుజువైంది. భద్రాచలం ఎల్ఐసీ బ్రాంచ్ గత నెల రోజుల నుండి పాటిస్తున్న పద్దతి ఇటు పాలసీదారుల్లోను, ఇటు ఏజెంట్ వ్యవస్థలోను, పోలీసు వ్యవస్థలోను, న్యాయ వ్యవస్థలోను అనేక అనుమానాలకు తావిస్తుంది. వివరాలలోకి వెళితే ....

బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామం భాస్కర్‌నగర్‌కు చెందిన భూక్య శ్రీరాములు, తండ్రి




:భాస్య, అనే వ్యక్తి జూన్ 21, 2024వ సంవత్సరం తెల్లవారుజామున 3.30 నిమిషాలకు చనిపోయాడని తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కుక్కునూరు మండలం నుంచి మరణధృవీకరణ పత్రం తీసుకుని వచ్చి భద్రాచలం ఎల్ఐసీ కార్యాలయంలో సమర్పించి అతనిపై ఉన్న రూ.10లక్షల భీమా నగదును తీసుకున్న సంఘటన చోటుచేసుకుంది. అయితే కనీసం భూక్య శ్రీరాములకు తన పేరు మీద భీమా కట్టిన సంగతి కూడా తెలియదని, భీమా నగదు కోసమే తన పేరును వాడుకుని, తనను చంపడానికి ప్రయత్నించి అది కుదరక నకిలీ ధృవీకరణ పత్రం సృష్టించి భీమా మొత్తం పొందారని, ఇట్టి మోసానికి సహకరించిన, పాల్పడిన వారిపై పూర్తి న్యాయ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా పరంగా రోడ్డెక్కి మొరపెట్టుకుంటున్న సంఘటన సంచలనంగా మారింది.

**-డిటెక్టివ్ సినిమాను మించిన "క్రైమ్స్" :** ఒకప్పుడు డిటెక్టివ్ సినిమా విడుదల అయిన సినిమాలో డబ్బు కోసం ఇంత నీచానికి దిగజారుతారా ... నేరప్రవృత్తిలో ఇలాంటి సంఘటనలు కూడా ఉంటాయా ... భీమా నగదు కోసం ఇంత ఫ్రీ ప్లాన్‌గా స్కెచ్ వేస్తారా అని క్షణం క్షణం ఆసక్తికర సన్నివేశాలతో తీసిన సినిమాను చూసి ప్రేక్షకులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం భద్రాచలం ఎల్ఐసీ కార్యాలయం కేంద్రంగా జరిగిన సంఘటనను పరిశీలిస్తే అంతకు మించి ఆసక్తికరమైన సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. వివరాలలోకి వెళితే ... లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫ్ కార్పొరేషన్‌లో పాలసీదారులను ఆకర్షించడానికి,




వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేయడానికి సంస్థ అనేక రకాలైన పాలసీలను ప్రవేశపెడుతూ ఎప్పటికప్పుడు పాలసీదారులను ఆకర్షించే విధంగా భీమా సౌకర్యాలను చూపిస్తూ ముందుకు పోతుంది. ఇందులో భాగంగా రిటెన్ పాలసీలో ఉన్న సౌకర్యాలను ఆసరాగా చేసుకుని కొంతమంది కేటుగాళ్ళు డిటెక్టివ్ సినిమా కథను ఇక్కడ అమలు చేయడం మొదలుపెట్టారు. ఈ పాలసీలో అతి తక్కువ నగదు చెల్లించి ఎక్కువ భీమా ఏ విధంగా పొందవచ్చు ... అనే వివరాలు తెలుసుకుని పాలసీదారుడికే తెలియకుండా భూక్య శ్రీరాములు యజమాని, ఒక ఎల్ఐసీ ఏజెంట్ యాకూబ్‌పాషా అనే వ్యక్తులు భీమా పాలసీని చేసి సంవత్సరంనకు రూ.3వేలు చెల్లిస్తూ భీమా సౌకర్యం పొందడానికి అవసరమైన సమయం వరకు కట్టారు. అనంతరం వాళ్ళ మెదడులో ఉన్న ఖర్కషమైన ఆలోచనలకు పదును పెట్టారు. పాలసీదారుడు చనిపోయినట్లుగా 21.06.2024 తేదీన ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం నుండి మరణ ధృవీకరణ పత్రం తీసుకుని వచ్చి పాలసీదారుడు చనిపోయిన తరువాత సమర్పించాల్సిన అన్ని పత్రాలను జత చేసి ఎల్ఐసీ కార్యాలయంలో గత 27 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న ఒక సీనియర్ ఉద్యోగి ద్వారా సమర్పించినట్లు సమాచారం. ఎల్ఐసీ నిబంధనల ప్రకారం వరుసగా పాలసీ ఎటువంటి అవరోధాలు లేకుండా ఐదు సంవత్సరాలు చెల్లించడం వలన ఎటువంటి విచారణ లేకుండా భీమా నగదును చెల్లించే అవకాశాన్ని వాడుకుని గుట్టుచప్పుడు కాకుండా నామిని పేరుగా ఉన్న శ్రీరాములు భార్య బ్యాంకు ఖాతాలో అక్షరాల రూ.10లక్షలు జమ చేయించినట్లు




సమాచారం. ఇట్టి నగదు నుంచి నామమాత్రంగా శ్రీరాములు భార్యకు ఇచ్చి మిగిలిన మొత్తం శ్రీరాములు యజమాని, ఎల్ఐసీ ఏజెంట్ యాకూబ్‌పాషా, ఆ కార్యాలయ ఉద్యోగి పంచుకున్నట్లుగా సమాచారం. ఈ విధంగా ఒక మనిషి పేరు మీద తనకు తెలియకుండానే ఐదారు సంవత్సరాల ముందు నుంచే భీమా పాలసీ తీసుకుని సమయం పూర్తయ్యే వరకు చెల్లించి అనంతరం అతనిని హత్య చేయడమా ..? లేక చనిపోయినట్లుగా పత్రాలు సృష్టించడమా ..? అనే కోణాలలో జరిగిన సంఘటన సినిమాలో వచ్చిన కథలను మించి ఉండడం యావత్ తెలంగాణ ప్రజలనే ఆశ్చర్యానికి గురి చేసింది.

**-రికవరీనే ధ్యేయం ... చర్యలు శూన్యం ... అదే ఎల్ఐసీ శాసనం :** ఎల్ఐసీ శాఖ వారు తమ సంస్థను మోసం చేసి కొట్టేసిన సొమ్మును రికవరీ చేసుకోవడమే ధ్యేయంగా విధులునిర్వహిస్తుందే తప్ప ఇట్టి మోసగాళ్ళను ఆటకట్టిస్తూ మరొకరు ఇలాంటి మోసాలకు పాల్పడకుండా చట్టపరమౌన చర్యలు తీసుకోవడంలో శూన్యమని, అదే ఎల్ఐసీ అధికారుల శాసనం అని, పాలసీదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి మోసాలకు పూనుకున్న కేటుగాళ్ళను కఠినంగా శిక్షిస్తూ చట్టపరమైన చర్యలకు ఫిర్యాదు చేస్తూ కఠినమైన చర్యలను తీసుకుంటే మరొకరు ఇటువంటి అడ్డదారులు తొక్కరని ఇటువంటి కేటుగాళ్ళను చూసి, చూడనట్లు ఉదాశీనతతో విడిచిపెట్టడం మూలంగానే అనేకమంది ఇట్టి నేరాలకు పాల్పడుతున్నారని పాలసీదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వెలుగు చూసిన ఈ ఒక్క సంఘటననే మొదటిది, చివరిది కాదని, ఒక భద్రాచలం ఎల్ఐసీ కార్యాలయం కేంద్రంగానే గత 30 సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు విచారణ చేపడితే రూ.10కోట్లపైనే అవినీతి జరిగి ఉంటుందని పాలసీదారులు ఆరోపిస్తున్నారు. ఇంటి గుట్టు ఈశ్వరుడైనా కనిపెట్టలేడు అన్నట్లుగా ఇట్టి కేటుగాళ్ళతో చేతులు కలిపి సంస్థ నిధుల దోపిడికి ఆధ్యం పోస్తూ సహకరిస్తున్న సంస్థలోని అవినీతి అధికారులపై కూడా పూర్తి స్థాయి న్యాయ విచారణ చేపట్టాలని పాలసీదారులు డిమాండ్ చేస్తున్నారు. నేటి వరకు సాక్షాధారాలతో బయట పడి నగదు రికవరీ అయ్యి తప్పు చేసిన వ్యక్తులు బయట పడిన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషన్ నందు ఒక్క ఫిర్యాదు కూడా చేయకపోవడం పట్ల ఎల్ఐసీ ఉన్నతాధికారుల తీరుపై అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇట్టి స్కామ్ బయట పడిన గంటల వ్యవధిలోనే రూ.10లక్షల నగదు ఎల్ఐసీ కార్యాలయానికి చెల్లించడంపై దీని వెనుక పెద్దల హస్తం ఉన్నట్లుగా అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

**-నేను బతికుండగానే చంపేశారు అంటున్న పాలసీదారుడు :** బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామం భాస్కర్‌నగర్ ప్రాంతానికి చెందిన భూక్య శ్రీరాములు, తండ్రి : భాస్య అనే వ్యక్తి మీడియా సాక్షిగా తాను అదే ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి దగ్గర ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నానని, తనకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇప్పిస్తానని, దాని కోసం ముందుగా భార్య, భర్తలు ఇరువురు బ్యాంకు ఖాతా తెరవాలని చెప్పి సారపాకలోని ఎస్‌బీఐ శాఖ నందు తన భార్య పేరు మీద ఖాతా తెరిపించి అట్టి ఖాతాకు సంబంధించిన పుస్తకం, మా ఇరువురి ఆధార్‌కార్డులు తన వద్దనే ఉంచుకున్నాడని, ఇండ్లు ఇప్పించే వంకతో చదువురాని మా చేత అనేకపత్రాలపై సంతకాలు చేయించుకున్నాడని, తన వద్దనే పనిచేయడం మూలంగా యజమానిని నమ్మి ఆయన చెప్పిందెల్లా చేసినట్లు తెలియజేశారు. కానీ తన పేరు మీద ఎల్ఐసీ ప్రీమియం తీసుకున్నట్లు కానీ, తన బతికుండగానే చ ని పో ం ఐ న ట ్ల మరణధృవీకరణ పత్రాన్ని సృష్టించి భీమా నగదు తీసుకున్న ఏ ఒక్క సంఘటన తనకు తెలియదని ఆరోపించారు. అంతేకాకుండా తనకు నామినిగా పెట్టిన తన భార్య ఖాతా నుంచి కూడా నగదు తీసుకున్న సమయంలో ఆమెను అనేక మాయమాటలు చెప్పి నగదు డ్రా చేసి నామమాత్రంగా ఆమె చేతికి కొంత డబ్బులు ఇచ్చారని, అది దేనికి సంబంధించినవో తనకు తెలియనివ్వలేదని ఆరోపించారు. బహుశా తనను భీమా నగదు కోసం చంపడానికి ప్లాన్ చేసి ఉండవచ్చునని, అది కుదరక కుక్కునూరు మండలం నుంచి నకిలీ మరణధృవీకరణ పత్రం సృష్టించి భీమా నగదు తీసుకున్నా రని ఆరోపించారు. ఈ విధంగా తనను బతికుండగానే చంపేసి భీమా నగదు కొట్టేసిన కేటుగాళ్ళు అయిన తన యజమాని, ఎల్ఐసీ ఏజెంట్, అతనికి సహకరించిన మరొక వ్యక్తి, ఎల్ఐసీ కార్యాలయంలో పనిచేస్తున్న మరికొంతమంది సభ్యులపై పూర్తి స్థాయి విచారణ చేసి మరొకరికి ఇంతటిఘోరమైన అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను మీడియా పరంగా వేడుకుంటున్నానని తెలిపారు.

**-బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్న బూర్గంపహాడ్ పోలీస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనాత్మకమైన భూక్య శ్రీరాములు, బతికుండగానే చనిపోయినట్లు నకిలీ ధృవీకరణ పత్రాలు సృష్టించి రూ.10లక్షల భీమా నగదును కొట్టేసిన కేటుగాళ్ళపై వచ్చిన ఫిర్యాదు గురించి స్థానిక బూర్గంపహాడ్ పోలీసులను ప్రభాతవార్త వివరణ కోరగా ... భూక్య శ్రీరాములు నుంచి ఫిర్యాదు వచ్చిన మాట వాస్తవమేనని, ఇట్టి ఫిర్యాదుపై విచారణ చేపట్టామని ఎస్సై రాజేష్ తెలియజేశారు. అయితే ఇట్టి స్కామ్‌కు సంబంధించి ఎల్ఐసీ శాఖ నుంచి లిఖితపూర్వకమైన ఫిర్యాదు చేసి ఉంటే మరింత లోతుగా విచారణ చేపట్టడానికి అవకాశం ఉంటుందని, ఇప్పటి వరకు అట్టి శాఖ నుంచి ఎటువంటి ఫిర్యాదు తమకు రాలేదని పోలీసులు తెలియజేశారు.

# బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని




ఖమ్మం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : కుల గణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వెంటనే అసెంబ్లీలో బిల్లు పెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటి, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయటం వలన ఉపయోగం ఉండదన్నారు. చట్టం చేయటం ద్వారానే బిసి లకు న్యాయం జరుగుతుందన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనం కోసం కుల గణనను వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. బిసిలకు అన్యాయం చేస్తున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమన్నారు. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కలు, కుల గణన చేపట్టాల్సిన బాధ్యత కేంద్రానిదే అన్నారు. బిజెపి నాయకులు ఇక్కడ బిసిల గురించి మొసలి కన్నీరు కార్చటం కాదు, బిసిలపై నిజంగా ప్రేమ ఉంటే నరేంద్ర మోడీని ఒప్పించి దేశవ్యాపితంగా కుల గణన చేపట్టాలని ఆయన సవాల్ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మిర్చి రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, క్వింటాల్‌కు కనీసం 25 వేల రూ.లు ఇచ్చి కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం వచ్చే బడ్జెట్‌లో తగిన విధంగా నిధులు కేటాయించాలన్నారు. బడ్జెట్‌లో నిధులు యివ్వకుంటే ప్రభుత్వానికి నిరసనలు తప్పవన్నారు. ..ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, డివిజన్ కార్యదర్శులు మడుపల్లి గోపాల్‌రావు, శీలం సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నేడు జిల్లా పర్యటనకు రానున్న డిప్యూటీ సీఎం

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క నేడు ఖమ్మం జిల్లా పర్యటనకు రానున్నారు. ఉదయం 7:30 గంటలకు హైదరాబాదు నుంచి బయలుదేరి 11 గంటలకు ముదిగొండ మండలం లక్ష్మీపురం గ్రామానికి చేరుకుంటారు. లక్ష్మీపురం లో 1: 30 గంటల వరకు ఆ గ్రామంలో కార్యక్రమాల్లో పాల్గొని అక్కడ నుండి బయలుదేరి గంధసిరి గ్రామానికి వెళతారు. ఆ గ్రామంలో , మట్ట జనార్ధన్ రెడ్డితో కలిసి ఇటీవల వివాహం చేసుకున్న నూతన దంపతులను ఆశీర్వదిస్తారు . అక్కడినుండి బాణాపురం గ్రామానికి వెళతారు. అక్కడ మధ్యాహ్నం 2: 30 గంటల వరకు, ముఖ్యమైన నాయకులతో ఆయన మాట్లాడతారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన నాయకులతో చర్చిస్తారు. సాయంత్రం నాలుగు గంటలకు బాణాపురం నుండి బయలుదేరి మధిర వెళతారు. మధిర ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సర్వీస్ సెంటర్ ను ఆయన ప్రారంభిస్తారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలతో అధికారులు అనధికారులతో మాట్లాడతారు. ఆ తర్వాత మధ్యలో ఒక వివాహ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. రాత్రి 9 గంటల 45 నిమిషాలకు మధిర నుండి బయలుదేరి రాత్రి 10 గంటలకు ఖమ్మం చేరుకుంటారు. ఖమ్మంలో రాత్రి బస చేసి తెల్లవారి సోమవారం ఉదయం 8:00 గంటలకు బయలుదేరి హైదరాబాద్ వెళ్తారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ , శరత్ మాక్సి విజన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో పెద్దతండాలో గల ఆర్టీసీ కాలనీ ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు మార్కుల సాధనే జీవితలక్ష్యం కాదని సామాజిక స్పృహ కూడా విద్యలో భాగమని, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పలు సమస్యలపై గ్రామీణ ప్రజలకు వివరిస్తున్నారని. దీంతో కళాశాలల్లో అమలు చేస్తున్న జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక స్పృహ, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడుతాయని, సమాజ సేవ చేయాలని అనుకునే యువతకు వేదికగా ఎన్ఎస్ఎస్



తోడ్పడుతుందని, మా కళాశాల విద్యార్థినులు అటు విద్యాలోనూ సామాజిక సేవల్లోనూ ముందంజలో వుంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మ కళాశాలను ఎన్నుకొన్నందుకు శరత్ మాక్సి విజన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శరత్ మ్యాక్సీ విజన్ సంస్థ ప్రతినిధి నరేందర్ మాట్లాడుతూ ..ఉచిత కంటి పరీక్షా శిబిరాలు ముఖ్యమైనవి ఎందుకంటే అవి కంటి పరిస్థితులను ముందుగానే గుర్తించి చికిత్స చేయడంలో సహాయపడతాయని, ఇది మెరుగైన దృష్టి జీవన నాణ్యతకు దారితీస్తుందని తెలిపారు.

# చికెన్ షాపులు, రెస్టారెంట్లు, హోటళ్లపై దాడులు

ఖమ్మం కార్పొరేషన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాలతో శానిటేషన్ సూపర్ వైజర్ సాంబయ్య తనసిబ్బంది తో కలిసి పలు డివిజన్స్ తిరిగి.చికెన్ శాపులు,రెస్టారెంట్స్,హోటల్స్ పై దాడులు నిర్వహించారు. శనివారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో వివిధ డివిజన్స్ లో శానిటేషన్ సూపర్ వైజర్ సాంబయ్య చికెన్ షాపుల్లో సోదాలు నిర్వహించగా శాపుల పరిసరాల్లో అపరిశుభ్రంగా ఉండటాన్ని గుర్తించి షాపుల యజమానులకు జరిమానా విధించటం జరిగింది.అలాగే రెస్టారెంట్స్,హోటల్స్ తనిఖీలు నిర్వహించగా నిలవ ఉన్న మాంసం,చికెన్ ను గుర్తించి,వారికి ఫైన్ వేయటం జరిగింది.దుకాణాల్లో 34 కేజీల సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను రికవరీ చేసి 14 వేల రూపాయలు



ఫైన్స్ వేయటం జరిగింది .ఈ తనిఖీలో తనతో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్స్. శంకర్, ఎ వెంకటేశ్వర్లు,షేక్. బాబు, భీమయ్య జవాన్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఇనుప మెట్లు ఏర్పాటు చేయాలి

### అదనపు కలెక్టర్ కు వినతి

ఖమ్మం ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ఖమ్మం నగరంలోని జెడ్.పి. సెంటర్ వద్ద ఉన్న భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మహా విగ్రహం చుట్టూ ఇనుప మెట్లు ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి నందిగామ రాజ్ కుమార్ ప్రతినిధి బృందం శనివారం వినతి పత్రం అందజేశారు.అంబేద్కర్ విగ్రహం ఎత్తుగా ఉన్న కారణంగా ప్రతి సంవత్సరం వారి యొక్క పుట్టిన రోజు, వర్ధంతి వేడుకల సమయంలో నివాళులు అర్పించడానికి విగ్రహానికి పూలమాలలు వేయడానికి ప్రజాప్రతినిధులు , కుల సంఘాలు చాలా ఇబ్బంది పడుచున్నాయని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వెనుక భాగంలో ఇనుప మెట్లు ఏర్పాటు చేసినట్లయితే పూలమాలలు వేసేందుకు చాలా సౌకర్యంతంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులునందిగామ రాజ్ కుమార్, ఉపాసక బసవయ్య, ఎం ఆర్ పి ఎస్ మహిళా విభాగం నాయకురాలు దగ్గుపాటి రమాదేవి, బిసి సంఘం పెళ్లూరి విజయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సంస్కృతిక సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్లారావు, అక్బర్,దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ ఖమ్మం జిల్లా చైర్మన్ షేక్ అబ్దుల్ రహిమాన్,జిల్లా వైస్ చైర్మన్ మామిడాల ఝాన్సీ, జిల్లా కన్వీనర్ దామల్ల జయ, జిల్లా ప్రచార కార్యదర్శి ఆకారపు కృష్ణవేణి, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దపాక విజయ్,నరేందర్, అంబేద్కర్ నాగరాజు, యస్సీ, ఎస్టీ, బి.సి. మైనార్టీ బహుజనులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ 286 జయంతి వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తుమ్మల

రఘునాథపాలెం, ప్రభాతవార్త



రఘునాథపాలెం మండల కేంద్రంలో రైతు వేదిక సమీపంలో సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్286 జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. లంబాడీల ఇష్టదైవం సేవాలాల్ అని కొనియాడారు.. సాంప్రదాయపరంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన అన్నారు.

# ఆదివాసి ఉద్యోగులు ఏం పాపం చేశారు.. ?

**- ముందు వచ్చిన చెవుల కన్నా వెనుక వచ్చిన కొమ్ములు మిన్ననా?**

**- ఆదివాసి జేఏసీ మండల అధ్యక్షుడు పోలెబోయిన వెంకటనారాయణ.**

కరకగూడెం,ప్రభాత వార్త: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆదివాసి సంఘాల ఐక్యవేదిక సమావేశంలో ఆదివాసి జేఏసీ మండల అధ్యక్షుడు పోలెబోయిన వెంకటనారాయణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల బంజారా ఉద్యోగులకు గత మూడు సంవత్సరాల నుండి సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవం పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ది.15 22025 న రాష్ట్ర ప్రభుత్వం లంబాడీలకు ప్రత్యేకమైన సెలవు ఇవ్వడం దుర్మార్గమైన చర్యగా ఆదివాసీ సంఘాలు భావిస్తున్నాయి అన్నారు. ఆ సేవాలాల్ ఎక్కడ ఏ రాష్ట్రంలో పుట్టాడో బంజరులు ఆ రాష్ట్రంలో ఉన్న రిజర్వేషన్ కులంలో ఉండాలని స్వచ్ఛందంగా ప్రకటించుకోవాలి .ఉదాహరణకు, మహారాష్ట్రలో బీసీలుగా ఉన్నారు తెలంగాణ రాష్ట్రంలో కూడా బీసీలుగా ఉండాలి. ఉనికి కోసం గుర్తింపు కోసం వివిధ రకాలైన దేవతలను ప్రజల ముందుకు తెచ్చి ఆదివాసీ ఉద్యోగులకు, విద్యార్థులకు, ప్రజానీకానికి మొత్తం మీద ఆదివాసి సమాజానికే చేటు తెచ్చే పాలకుల ఓటు రాజకీయానికి స్వస్తి పలకాలన్నారు. ఆదివాసీల ఆరాధ్య దైవమైన ఆదిపరాశక్తి సమ్మక్క సారలమ్మ కు లేని సెలవు కులగురువులకు ఎందుకు అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆగస్టు 9వ తేదీకి లేని ప్రత్యేకత సేవాలాల్ జయంతికి ఎందుకు ఇస్తున్నారు అని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిపాలించే నాయకులకు అర్థం కావలసిన అవసరం ఉందన్నారు. ఆదివాసి పేరుతో గెలిచిన



ఆదివాసి ఎమ్మెల్యేలు ఎలా నిద్రపోతున్నారు, కేవలం ఓట్ల కోసం ఆదివాసిగా చెప్పుకునే ఎమ్మెల్యేలు కూడా ఆదివాసీలను మోసం చేస్తున్నారు. ఒకసారి ఆదివాసీ ప్రజానీకం ఆలోచించండి వందకు వందశాతం బంజారా ఉద్యోగులు ఉన్న పాఠశాలల పరిస్థితి ఏమిటని ఆదివాసీ ప్రజానీకం ప్రశ్నిస్తుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి ఉద్యోగ నియామకంలో ఒక్క ఉద్యోగం కూడా ఆదివాసీలకు దక్కకుండా చేసిన బంజారులకు ఈ సెలవు తీసుకునే అర్హత లేదన్నారు.కనీసం ఆదివాసీలకు సేవ చేసే విధానం కూడా బాగాలేదు. ఇప్పటికైనా ఇలాంటి కుల సమస్యలను పాలకులు ఆలోచించాలని అన్ని ఆదివాసి సంఘాలు మొత్తం ముక్తకంఠంతో ఖండిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల ఆదివాసి జేఏసీ ప్రధాన కార్యదర్శి కలంసాంబమూర్తి, కమిటీ సభ్యులు పోలెబోయిన కార్తీక్ , ఇర్ప నాగకృష్ణ, కలం సంపత్ , పోలెబోయిన రాజు,సుతారి నాగేశ్వరరావు, ఊకే నరేష్, చందా అశోక్, పోలెబోయిన సత్యనారాయణ, కొమరం సాంబశివరావు,పోలెబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం బెల్ట్‌షాపులను నియంత్రించాలి

**- జాతీయ ఆదివాసీ సంరక్షణసమితి జిల్లా అధ్యక్షుడు ఇర్పా రవికుమార్**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15 ః పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల్లో మద్యం బెల్ట్‌షాపులను నియంత్రించాలని జాతీయ ఆదివాసీ సంరక్షణసమితి జిల్లా అధ్యక్షులు ఇర్పా రవికుమార్ అన్నారు. ఆయన శనివారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు.ప్రతిగ్రామంలో మద్యం బెల్ట్‌షాపులు రెండు నుంచి ఐదువరకు నిర్వహిస్తున్నారని, మద్యం క్వాటర్‌కు అదనంగా రూ.40 నుంచి రూ.50 వరకు మద్యం ప్రియులనుంచి దోచుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే ఎక్సైజ్‌శాఖ అధికారులకు కూడా ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. మద్యం అధికధరలను నియంత్రించాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని ఆయన తెలిపారు.



# ఈ నెల 16 నుంచి కుటుంబ సమగ్రసర్వే

**- మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15 ః

ఈ నెల 16 నుంచి 28వరకు రాష్ట్రప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్రసర్వేను నిర్వహిస్తున్నట్లు మణుగూరు ఎంపీడీవో తేళ్లూరి శ్రీనివాసరావు తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ఇంతకుముందు సర్వే చేసుకోని కుటుంబాల కోసం రాష్ట్రప్రభుత్వం మరో అవకాశం కల్పిస్తుందని, సర్వే చేసుకునేందుకు మూడు సులభమార్గాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. టోల్‌ఫ్రీ నెంబరు 040-211 11 111 ద్వారా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు, సమీప ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సందర్శించి గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోకార్యాలయాలు, పట్టణ ప్రాంతాల్లో వార్డు ఆఫీసుల్లో, ఆన్‌లైన్‌లో సర్వే ఫారం డౌన్‌లోడ్ చేసుకొని, ఫారం పూర్తిచేసి సమీప ప్రజాపాలన సేవాకేంద్రాల్లో సమర్పించవచ్చునన్నారు. సర్వేలో పాల్గొని పథకాల్లో హక్కులను సురక్షితం చేసుకోవాలని ఆయన తెలిపారు.



# అమరజవాన్లకు ఘననివాళులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15 ః భారతదేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరజవాన్లకు ఘనంగా నివాళులర్పిస్తూ శుక్రవారం రాత్రి మణుగూరు పట్టణంలో పినపాక నియోజకవర్గ ప్రజానీకం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.



# దశదినకర్మలకు ఆర్థిక సహాయం

పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 15 : మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన అంగడి కాంతమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది సుబ్బారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి దశదినకర్మల నిమిత్తం సహాయంగా రూ.2వేలనుకుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తమకు సహాయం చేసినందుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కొమరం వెంకటేశ్వర్లు,జాడి రాంబాబు (రాములు), గొంది శ్రీనివాసరావు, కొమరం విజయ్, బంగారి రత్తయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలకు ఆర్థిక సహాయం అందించిన యువత

పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 15 : మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన అంగడి కాంతమ్మ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్య కారణంగా మరణించింది.బాధిత కుటుంబ సభ్యులకు చేయూతగా నిలబడిన గ్రామ యువకులు దశదినకర్మ నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామంలో ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా మేము ఉన్నాం అంటూ గ్రామంలోని యువత ముందుకు వచ్చి తమ వంతు సహాయాన్ని అందించడాన్ని పలువురు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో గతంలో అనారోగ్య సమస్యలతో ఉండి పలువురు ఆర్థికంగా ఇబ్బందు పడుతున్న నేపథ్యంలో తమ వంతు సహాయంగా యువత ముందుకు వచ్చి బాధితకుటుంబ సభ్యులకు అండగా నిలబడి బాధితుల సమస్యలను పరిష్కరించడంలో కృషి చేయడం జరిగింది.కార్యక్రమంలో స్థానిక గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.








# సరైన సమయంలో టీకాలు వేయాలి

**- మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు నిషాంత్‌రావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15 ః సరైన సమయంలో సరైన వ్యాధి నిరోధక టీకాలను వేయాలని మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిషాంత్‌రావు తెలిపారు. శనివారం ఆయన మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీ పరిధిలోగల వలస ఆదివాసీ గిరిజన గ్రామమైన విప్పలగుంపు గ్రామంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతిఒక్కరు సమయపాలన పాటించాలన్నారు. గ్రామస్తులకు వ్యాక్సిన్ తదుపరి తేదీనిగుర్తుచేయాలని, ఏఈఎఫ్ఐ కిట్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పగిడేరులోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. షుగర్, బీపీ ఉన్నవారిని గుర్తించి ఆన్‌లైన్ చేయాలని, వారికి ప్రతినెలా మందులు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రాంప్రసాద్, కృష్ణ,సుజాత, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కాంట్రాక్టు కార్మికులపై పెనాల్టీలను రద్దుచేయాలి

**- గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్డీ నాసర్‌పాషా**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15 ః కాంట్రాక్టు కార్మికులు విధులకు గైర్హాజరైతే కాంట్రాక్టర్ల ద్వారా సింగరేణి యాజమాన్యం విధిస్తున్న పెనాల్టీని వెంటనే రద్దుచేయాలని గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్డీ నాసర్‌పాషా డిమాండ్ చేశారు. శనివారం ఆయన మణుగూరు ఏరియా కొండాపురం సీఎస్‌పీలో కాంట్రాక్టు కార్మికులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికులు అనారోగ్యంతోనే లేక అత్యవసర పనిమీదనో విధులకు రాలేకపోతే తమ జీతం కోల్పోవడంతోపాటు సింగరేణి యాజమాన్యానికికాంట్రాక్టర్ ద్వారా పెనాల్టీ రూపంలో ఎదురుదబ్బులు చెల్లించడం అమానవీయమని అన్నారు. దీనిని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, మణుగూరు ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి దుర్గం ప్రణయ్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు సాధనపల్లి రవి, సింగరేణి వర్కర్స్ యూనియన్‌నాయకులు పెనుగొండ నాగార్జున, వెంకటేశ్వర్లు, భద్రం, నగేష్, సంజీవరావు, లక్ష్మీనారాయణ, పిచ్చయ్య,లింగయ్య, కృష్ణ, అరుణ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15

శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ జయంతి పురస్కరించుకొని అశ్వాపురం మండల కేంద్రం లో మినీ సేవా ఘాట్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు అశ్వాపురం తహశీల్దార్ స్వర్ణ, మండల విద్యాధికారి వీరాస్వామి, సేవాలాల్ ఉత్సవ కమిటీ సభ్యులు, బంజారా సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉద్యమిద్దాం

**టేకులపల్లి, ప్రభాతవార్త:** సిపిఐఎంఎల్( న్యూడెమోక్రసీ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తారీఖున కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ ముద్రించిన వాల్ పోస్టర్లను ఈరోజు టేకులపల్లి మండల కేంద్రంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు..ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ మాట్లాడుతూ ....కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అమలు కానీ అనేక హామీలను ప్రజలకు ఇచ్చి అందులో 6 గ్యారెంటీలను గ్యారెంటీగా అమలు చేస్తామని ఆరు గ్యారెంటీ ల పేరుతో ఎన్నికల ప్రణాళికను ప్రజల ముందు ఉంచి ప్రజలను



మోసం చేసి అధికారం చేపట్టిన తర్వాత ఆరు హామీలను అటకెక్కించిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలకై ఈనెల 20వ తారీఖున హైదరాబాదులో జరుగు ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యం ఏడవ గ్యారెంటీగా ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడవ గ్యారెంటీని ఏటిలో కలిపారని ఏ ఒక్క హామీపై స్పష్టత లేదని అధికారమే పరమావధిగా హామీలను గుప్పించి నేడు కాలయాపన చేస్తూ గడువులు పెడుతూ ప్రభుత్వం అసమర్ధతను చాటుకుంటుందని అన్నారు. హామీల అమలకై ప్రజలు .కార్మిక వర్గం హైదరాబాదులో కదం తోక్కాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జా. భూక్య నర్సింగ్ . గుగులోత్ రామచందర్. ఎట్టి నరసింహారావు కోడెం రవి. బోడ మంచా. మంగీలాల్ .బాలు. పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ మండల కార్యదర్శి. తోటకూరి సతీష్. తదితరులు పాల్గొన్నారు .

# సవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలి

**టే కులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి మండల కేంద్రంలోని సేవా ఘడ్ యందు ఉన్న శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అలయం యందు. శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం సేవాలాల్ మహారాజ్ ఆలయం నుండి బోడు ఎక్స్ రోడ్డు వరకు సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుక మహార్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ అనంతరం మహభోగ్ బండారో కార్యక్రమం జరిగింది. సద్భావన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య . కోరం కనకయ్య మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు బంజరుల ఆరాధ్య దైవం అతను అహింస, ధర్మం గొప్పతనాన్ని బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారని, మానవాళికి సన్మార్గాన్ని నేర్పిన మహనీయుడు శ్రీ సంత్ సేవాలాల్ ఆయన మార్గం ఆచరణీయం అహింస మార్గాన్ని బోధించి బ్రిటిష్ వాళ్లపై తిరుగుబావుట



ఎగరవేసిన వారు. జాతి ప్రయోజనాల కోసం అహర్నిశలు పనిచేసిన సేవాలాల్ అందరికీ ఆదర్శం అని అన్నారు. శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం యొక్క డెలప్ మేట్ గుడి చుట్టూ ప్రహరీ గోడను త్వరలోనే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త భూక్య గన్ననాయక్, కోరం లక్ష్మి, ఉమా, ధల్ సింగ్ నాయక్, పుణ్యా నాయక్, ప్రేమ్ చందనాయక్, ధరావత్ సురేష్ నాయక్, రవి రాథోడ్, నాగరాజు నాయక్, కృష్ణా నాయక్, దేవ్ సింగ్ నాయక్, సక్రు నాయక్, మంగీలాల్ నాయక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక సేవలాల్ మహారాజ్ గుడి గోలియా తండా లో పొలాల్ మహారాజ్ క్యాలెండర్ ను శైలేంద్ర సింగ్ (యూనిట్ హెడ్ ఐటీసీ ఐ టి డి), శ్యామ్ కిరణ్ (జనరల్ మేనేజర్



హెచ్ ఆర్ ఐ టి సి ఐ టి డి) వారి చేతిలో మీదుగా ఆవిష్కరించారు. అనంతరం బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి. కోరం లక్ష్మి, కోయగూడెం మాజీ సర్పంచ్ ఉమా సురేందర్ చేతుల మీదుగా శాంతి సేవలాల్ క్యాలెండర్ ఆవిష్కరణ, అనంతరం పేదలకు బట్టలు పంపిణీ .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం అయినా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ని స్మరిస్తూ వారికి బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ గుడి వ్యవస్థాపకుడు ఇస్లావత్ నామానాయక్, బానోత్ బాలాజీ రావు, భూక్యా సైదులు, ఇస్లావత్ రమేష్, గుడి చైర్మన్ ఇస్లావత్ సాయి కృష్ణ , భూక్యా దేవా నాయక్, సంజయ్, సరిత తదితరులు పాల్గొన్నారు

# కెసిఆర్ పుట్టినరోజున మొక్కలు నాటుదాం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 17 న కేసీఆర్ పుట్టిన రోజు సందర్భాన్ని పురస్కరించుకొని పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు ఒక్కొక్క మొక్కని నాటాలని పిలుపునిచ్చిన సందర్భంగా శనివారం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర భావ్ సింగ్ నాయక్ ఒడ్డుగూడెం గ్రామపంచాయతీ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజు గారి జయంతి రోజున తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా రాష్ట్రానికి కెసిఆర్ గారి పాలనే శ్రీరామరక్ష అంటూ వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ మొక్కలు నాటడం హర్షినియం అన్నారు తెలంగాణకు హరితహారం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఒక అటవీ కరణ ఉద్యమ కార్యక్రమం అని అన్నారు.తెలంగాణ మొత్తంలో మొక్కలను నాటి పచ్చదనం కనిపించాలని లక్ష్యంతో రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని రూపొందించారని పేర్కొన్నారు. అంతరించిపోతున్న అడవులకు పునరుద్జీవాన్ని ఇవ్వటమే ఈ యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల యువజన నాయకులు భుక్య సురేష్ నాయక్ బానోతు రామదాసు నాయక్ బానోతు రాజు కుమార్ విమల్ ముకుంద రవీందర్ సంతోష్ రాహుల్ వంశీ చరణ్ గురు ప్రేమనగర్ మాలోత్ రాము, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శేషగిరిరావు వర్థంతి వేడుకలు

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపకుడు, సింగరేణి కార్మికోద్యమనేత దేవూరి శేషగిరిరావు 77 వ వర్థంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. శేషగిరిరావు చిత్రపటానికి ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి గని కార్మికోద్యమ నేత దేవూరి శేషగిరిరావు కార్మికోద్యమ చరిత్రలో చిరస్మరనీయుడని కొనియాడారు. తెల్లదొరల దౌర్జన్యం ఒకవైపు నైజం మూకల సైర్వవిహారం కాంట్రాక్టర్ల దోపిడీ మరోవైపు వారి మద్య నలిగిపోతున్న కార్మికులను ఒకటి చేసి కార్మిక వర్గం దోపిడీకి, పీడనకు గురిఅవుతూ చాలిచాలని వేతనాలతో రక్షణ అణువంతులేని భయంకరమైన ప్రదేశాలలో పనిచేస్తున్న కార్మిక వర్గానికి అండగా మే 1 1942లో ఎఐటియుసికి అనుబంధంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ను స్థాపించారన్నారు. భూగర్భ గనుల్లో పనిచేసే మహిళా కార్మికులను ఉపరితలంలో విధులు కల్పించే వరకు వారి అండగా పోరాటాలు సాగించి సఫలీకృతం అయ్యారని పేర్కొన్నారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు



నిర్వహించి కార్మిక వర్గానికి అండగా నిలబడినప్పుడే మనం వారికిచ్చే ఘనమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజారాం, వెంకటేశ్వర్లు, సంజీవ చారి, శ్రీనివాస్, భూషణం, దేవరకొండ శంకర్, బందం నాగయ్యా, ఉడుత ఐలయ్యా, కొమరయ్యా, ఇబ్రహీం, కొమరయ్యా, రాజయ్యా, పోచయ్యా, సత్యనారాయణ, భాస్కర్, రాజారామ్,సుబ్బరాజు,శ్రీలక్ష్మి పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

**ఇల్లెందు అర్బన్, ప్రభాత వార్త:**



గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ గా మహారాజ్ 286వ జయంతి వేడుకలను శనివారం కోటి లింగాల క్రాస్ రోడ్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ఆలయ చైర్మన్ భూక్యా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారాలను ఐక్యం చేయడం కోసం ప్రతి తండాను వారి అభివృద్ధి కోసం వారు స్వతహాగా స్వయంకృషితో ఎదగాలని సద్భావం అనే నినాదంతో ఆనాటి కాలంలో ఎంతో కృషి చేశారన్నారు. బ్రిటిష్ కాలంలో కూడా మతమార్పిడిని వ్యతిరేకించిన వారు సేవాలాల్ మహారాజ్ అని పేర్కొన్నారు. శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. మహారాజ్ జయంతినీ రాష్ట్ర పండుగగా గుర్తించి సెలవు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యల్. సునేష్, కృష్ణ, రవి నాయక్, తులసి రామ్, నరహరి, చాందావత్ రమేష్ బాబు, విజయ్, బావు సింగ్, కమలబాయ్, తారబాయ్, సరోజ, సుజాత బాయ్, లాల్ సింగ్, కోటియా, శ్రీను, దానిసింగ్, బి. రాములు, రాంజీ, తులసి రామ్, లోక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### టియుసిఐ మహాసభలను జయప్రదం చేయండి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** కొత్తగూడెం ఉర్దూ ఘర్ హాల్ లో జరిగే టియుసిఐ జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లులు



కోరారు. శనివారం ఇల్లందు పట్టణంలోని మున్సిపల్ వాటర్ సప్లై, సీఎస్పీ శ్రీదేవి గ్యారేజ్, వద్ద జరిగిన ప్రచారాలలో వారు మాట్లాడుతూ వేరువేరు చోట పాల్గొని వారు మాట్లాడుతూ జిల్లాలో ఇల్లందు, మణుగూరు, పాల్వంచ, కొత్తగూడెం, టేకులపల్లి, గుండాల ఏరియాలలో మహాసభలను నిర్వహించుకొని జిల్లా మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల వేతనాలు పెరుగుతున్న నిత్యావసర వస్తువులకు అనుగుణంగా లేవన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం కోరారు. కనీస వేతనం రూ. 26 వేల ఇచ్చే విధంగా ఈ ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ మహాసభలో చర్చించి పోరాటాలను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కార్మిక వర్గం ఈ మహాసభలో పాల్గొని తమ హక్కుల కోసం జరిగే, పోరాట కర్తవ్యాలను పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జిల్లా కార్యదర్శి వేముల గురునాథం, ఫయాజ్, రాజేష్, మహేష్, సదా, సంజీవ్, బాలాజీ, వెంకటేష్, నందు, రవి తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి - పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:*
సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. శనివారం బంజారా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఇల్లందు క్రాస్ రోడ్ లో గల కార్తీక వనంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కలెక్టర్ ను బంజారా సాంప్రదాయం ప్రకారం బంజారా ఉద్యోగులు సంప్రదాయం పద్ధతిలో తలపాగా చుట్టి ఎద్దుల బండి పై వేదిక వద్దకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ సంపత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారో , వింతి కార్యక్రమాలను నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ తన బోధనల ద్వారా బంజారా జాతి అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. తండాల నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. హింస, మత్తు, ధూమపానాలకు దూరంగా ఉండాలని హితువు పలికి యావత్ ప్రజానీకానికి ఆదర్శంగా నిలిచారని, బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి అని, దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సమాజ శ్రేయస్సు కోసం సంత్




సేవాలాల్ మహారాజ్ చూపించిన మార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు. సేవాలాల్ మహారాజ్ తన బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి తో కృషి చేశారని పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో మనమందరం పయనించి ఆయన ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో లో





జిల్లా,వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, డిసిహెచ్ఎస్ రవిబాబు, జి జి హెచ్ ఆర్ ఎం ఓ రమేష్ , బంజారా వైద్యులు , వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు .

## ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు



*అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో బంజారాల ఆరాధ్యదైవం శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక ఉపాధ్యాయుడు హలావత్ హరిబాబు ఇంటివద్ద సేవాలాల భోగ్భండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గోధుమ రవ్వ, నెయ్యి, జీడిపప్పు మొదలైన పదార్థాలతో నైవేద్యాన్ని తయారు చేసి ఆ నైవేద్యాన్ని హోమగుండంలో సేవాలాల్ మహారాజ్కి భోగ్ రూపంలో అగ్నికి సమర్పించారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని సేవాలాల్ మహారాజ్ని పూజించారు. ఈ సందర్భంగా భోగ్ బండారో ఉత్సవ కమిటి మండల చైర్మన్ హరిబాబు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రతీఏడాది ఈరోజున భోగ్ భండారో కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, ఇస్లావత్ రమేష్, సేల్స్ మెన్ భూక్యా కృష్ణ, తేజావత్ వెంకన్న, భూక్యా శోభన్బాబు, జరబ్లా వినోద్, కునుసోత్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి సహాయం



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:*
రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సహాయం చేశారు. పట్టణంలోని చిన్నంశెట్టిబజార్కు చెందిన మన్యం శివ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కాగా అతనికి తోడ్పాటుగా ఉండేందుకు గాను మున్నూరు కాపు సంఘం ద్వారా సేకరించిన విరాళం రూ.31500లు, అశ్వారావుపేట గ్రూప్ ద్వారా సేకరించిన రూ.15,500లు, చిన్నంశెట్టి బజార్ యూత్ ద్వారా సేకరించిన రూ.3వేలు ఇలా మొత్తం రూ.5వేలను శివ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ మండల అద్యక్షులు కురిశెట్టి నాగబాబు, గౌరవ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, కార్యదర్శి కట్టా శ్రీనివాసరావు, చిక్కం గోపాలకృష్ణ, పసుపులేటి రామస్వామి, మట్లకుంట కామేశ్వరావు, కర్నాటి నాగేశ్వరావు, తిరుమలశెట్టి అప్పారావు, శెట్టిపల్లి రఘురామ్, ఉపేంద్రరావు, మనోజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ముష్టిబండలో ఉడతనేని 32వ వర్ధంతి

*దమ్మపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



ఉడతనేని వెంకట్రావు 33వ వర్ధంతిని మండల పరిధిలోని ముష్టిబండలో శనివారం సిపిఎం పార్టీ మండల, గ్రామ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి శ్రీనివాసరావు అదక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండురంగారావు హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఎదుగుదలకు ఈ ప్రాంతంలో ఆయన ఎనలేని కృషిచేశారని, ఆనాటి జమిందారుల, పెత్తం దారుల, భూస్వాములు చేసిన ఆకృత్యాలు, ఆగడాలకు వ్యతిరేకంగా పేదలు, రైతులు, వ్యవసాయ కార్మికుల కోసం మిలిటెంట్ పోరాటాలు చేశారని అన్నారు. ఈ కార్యక్ర మంలో పిట్టల అర్జునరావు, దొడ్డ లక్ష్మినారాయణ, కొలికపోగు శ్రీనివాసరావు, కూకలకుంట సత్యనారాయణ, కూకలకుంట భద్రయ్య, రవి, రావు గంగాధర్రావు, కొలికపోగు జగపతిరావు, లచ్చన్న, ప్రశాంత్, నారపోగు అనిల్కుమార్, వీర వెంకట కుమార్, బసవ శ్రీనివాసరావు, చీకటి వెంకట లక్ష్మినారాయణ, జగన్నాధపు శ్రీనివాసరావు, తంగెళ్ళమూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ టోర్నమెంట్ కు ఎంపికైన చీపురుగూడెం విద్యార్థులు



*దమ్మపేట రూరల్, పిబ్రవరి15, ప్రభాతవార్త :*
ఈ నెల 18న హైదరాబాద్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ టోర్నమెంట్ కు మండలంలోని చీపురుగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక కాబడ్డారు. ఈ విషయం పై పాఠశాల ఫిజికల్ టీచర్ (పిఇటి) మాట్లాడుతూ ఈ నెల 13 వతేదీన పాల్వంచ పట్టణంలోని శ్రీనివాసా కాలనీ గ్రౌండ్స్లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ టోర్నమెంట్ లో చీపురుగూడెం విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 14,16,విభాగంలో పాఠశాల కు చెందిన విద్యార్థులు ఐదుగురు చక్కని ప్రతి భ కనబరచి రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయ్యారు. వీరిని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బి. సునీత తో పాటుగా ఉపాధ్యాయ సిబ్బంధి శనివారం అభినందించారు.

## సమ్మక్క, సారలమ్మ ఆలయంలో చోరీ

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామ శివారులో వేంచేసి ఉన్న సమ్మక్క, సారలమ్మ దేవాలయంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. శుక్రవారం అర్థరాత్రి సమయంలో అమ్మవార్ల ఆలయంలో ప్రవేశించిన గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి అమ్మవారి ఆభరణాలు, పట్టుచీరలు, పూజా సామగ్రిని ఎత్తుకెళ్ళారు. ఆలయ పూజారి ఉదయం ఆలయానికి వచ్చి చూసేసరికి తాళాలు పగులగొట్టి ఉండటంతో ఆలయ కమిటీ చైర్మన్ వగ్గెల వెంకటేశ్వరావు, వెంకట ముత్తమ్మలకు సమాచారం అందించారు. అమ్మవారికి చెందిన సుమారు 10 పట్టుచీరలు, వెండి ఆభరణాలు, కరిటీ, అలంకరణ సమాగ్రిని ఎత్తుకెళ్ళినట్లు గుర్తించారు. సామచారం అందుకున్న పోలీస్లు ఆలయాన్ని పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు.

## శోభాయమానంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం శోభాయమానంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు.

# ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలి

## మిర్చి 25 వేల రూపాయల గిట్టుబాటు కల్పించాలి



*కారేపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 420 హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 20 తారీఖున హైదరాబాదులో జరుగు భారీ ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ కారేపల్లి మండలం పేరుపల్లి ప్రాంతంలో శనివారం ప్రచారం నిర్వహించి వాల్ పోస్టర్లను న్యూ డెమోక్రసీ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులోనే ప్రజలకు ఇచ్చిన అన్ని రకాల వాగ్దానాలను అమలు చేస్తానని ప్రగల్బాలు పలికిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలలు కావస్తున్న ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని విమర్శించారు. రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు ఎం ఎస్ పి గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని మూలంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మిర్చి క్వింటాకు 25 వేల రూపాయల గిట్టుబాటు ధర కల్పించాలని అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. పోడు భూములన్నింటికీ పట్టాలి ఇవ్వాలని సీతారామ ప్రాజెక్ట్ సాగునీళ్లను ఏజెన్సీ ప్రాంత మండలాలకు అందించాలని రైతు భరోసా రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని అన్నారు. పోడు భూములన్నిటికీ పట్టాలి ఇవ్వాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కౌలు రైతులకు రైతాంగానికి ఎకరానికి 15000 రూపా యలు అందించాలని జ్యోతి పథకం ద్వారా మహిళలకు 12 వేల రూపాయలు ఆటో కార్మికులకు నెలకు 15 వేల రూపాయలు పెంచి ఇస్తానని చెప్పిన అన్ని రకాల పెన్షన్లను హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంగం ఏఐకేఎంఎస్ మండల నాయకులు అలం చంద్రయ్య గురవయ్య లక్ష్మీనారాయణ రాంబాబు బాటయ్య చంటి రామ్మూర్తి నాగేశ్వరరావు కోటయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

*కారేపల్లి,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:*

బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంతోష్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను శనివారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బంజారా గిరిజన నాయకులు సంతు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ జయంతి నీ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడానికి హర్షం వ్యక్తం చేస్తూ, గిరిజన నాయకులతో కలిసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు. బంజారాలకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో మహారాజ్ ఆలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని, కోరారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన బంజారా వేషధారణను తెలంగాణ సాంస్కృతిక ఆస్తిగా పరిగణించి ప్రభుత్వమే అందరికీ అందుబాటులో ఉండే విధంగా వస్త్రాలను తయారు చేసి



అందివ్వాలన్నారు., సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాల్లో తీసుకురావాలని, సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలను జయంతి సందర్భంగా అందరికీ అందించాలనే ప్రధాన ఆకాంక్షలను ప్రభుత్వం ముందు ఉంచారు. లైవ్ నాయకులు బాలు నాయక్ మాట్లాడుతూ సింగరేణి మండలం లో 41 గ్రామపంచాయతీలో వచ్చే సంవత్సరం నుండి సేవాలాల్ జయంతి ఉత్సవాలకు తనవంతుగా నైవేద్య సామాగ్రిని అందజేస్తానని తెలిపారు. పార్టీలకతీతంగా బంజారా నాయకులందరూ బంజారాల ఐక్యతకు, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలను కాపాడడం కోసం ఏకమవ్వాలని సూచించారు అనాదిగా వస్తున్న సాంప్రదాయాలను నేటి యువత ఆచరిస్తూ ముందు తరాలకి మార్గదర్శకులుగా ఉండాలన్నారు. బంజారా గిరిజనుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు అనంతరం లాకావత్ హేమ్లా నాయక్ దంపతులకు లంబాడి హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు మాలోత్ హెమ్లా నాయక్, బి. సుబ్బారావు,, బానోతు రాములు నాయక్, కేలోత్, రాములు నాయక్, బానోత్ శంకర్, బానోత్ బాలు నాయక్, బానోత్ దేవుసింగ్, బుక్య రామకోటి, భూక్యా శంకర్, ఇస్లావత్ రత్నా నాయక్, లకావత్ హేమల నాయక్, అజ్మీరా వీరు నాయక్, బానోత్ సుబ్బారావు, మాలోత్ శ్రీనివాసరావు, రాంబాబు, కిషన్ కేలోత్, రవి నాయక్, అజ్మీరా నాగేష్, కిషోర్, మాలోత్, దేవ్ సింగ్, గాంధీ, బానోత్ లక్ష్మణ్ నాయక్, దంజి లాల్, అజ్మీరా చందర్ పాల్గొన్నారు.

## పుల్లూరు బుగ్గవాగు ఆనకట్టు కుడి, ఎడమ కాల్వలను

# పరిశీలించిన హైదరాబాద్ మెయింటినెన్స్ ఎస్ఇ

*కామేపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :*

పులూన్లరు బుగ్గవాగు నుండి వచ్చే కుడి, ఎడమ పంట కాల్వలను శనివారం హైదరాబాద్ ఇరిగేషన్ ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ విభాగం సూపరింటెండెంట్ ఇంజనీర్ పి సత్యనారాయణ పరిశీలించారు. ఇటీవల వచ్చిన అధిక తుఫాన్ వలన్ల వరదా కాల్వలకు గండ్లు పడ్డాయని, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి తీసుకెళ్ళడంతో స్పందించిన ఎమ్మెల్యే పుల్లూరు , కామేపల్లి మండలం పొన్నెకల్లు, బర్లగూడెం, నెమలిపురి గోవింద్రాల, బండిపాడు గ్రామాలకు చెందిన రైతుల పొలాలకు సాగునీరు అందించే ఈ కాల్వలు 5కిలోమీటరన్ల వరకు ఉన్నదని, ఈ కాల్వలకు చాలా వరకు పెద్ద పెద్ద గండ్లు పడ్డాయని ఎమ్మెల్యే



హైదరాబాదులోని ఇరిగేషన్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళిన్ల వెంటనే గండ్లు పూడ్చాలని కోరడంతో హైదరాబాదు నుండి ఆపరేషన్, మెయింటెనెన్స్ విభాగానికి చెందిన కిలోమీటర్ల దూరం వరకు నడిచి గండ్లు పడిన ప్రదేశానిన పరిశీలించారు. తక్షణమే ఈ కాల్వకు 5కిలోమీటరన్ల మేర ఉనన సిల్ట్‌ను తొలగించి, సీసీ గైడ్ వాల్స్ నిర్మాణం కొరకు ఎస్టిమేషన్స్ వేయించి శాంక్షన్ చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట ఇరిగేషన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీనివాస చార్యులు, డివిజనల్ ఇంజనీర్ శంకర్, ఏఈ రమేష్ పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### మీనాక్షి నటరాజన్ నియామకం పట్ల కట్ల హర్షం

*వైరా,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జిగా మీనాక్షి నటరాజన్‌ను నియమించడం పట్ల రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కట్ల సంతోష్ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మీనక్షా నటరాజన్‌కు తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల పట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తిని మాజీ పార్లమెంటు సభ్యురాలిగా, అఖిల భారత ఎన్ఎస్‌యుఐ అధ్యక్షురాలిగా, మధ్యప్రదేశ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలిగా క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ నాయకురాలిగా ఎదిగారని, తెలంగాణ రాష్ట్రంలో అటు పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేస్తూ ముందుకు నడుపుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మీనాక్షి నటరాజన్‌ను తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జిగా నియమించినందుకు అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున కర్గే, మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

### కారేపల్లి రైల్వే స్టేషను లో రిజర్వేషన్ కౌంటర్ పునరుద్ధరణ.



*కారేపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవా ర్త*

కరోనా సమయంలో కారేపల్లి రైల్వే స్టేషన్ లో రద్దు చేసిన రిజర్వేషన్ కౌంటర్ ను రైల్వే అధికారులు ఎట్టకేలకు పునరుద్ధరించారు. ఖమ్మం జిల్లాలో ఏకైక రైల్వే జంక్షన్ అయిన కారేపల్లి రైల్వే స్టేషన్ లో రిజర్వేషన్ కౌంటర్ లేకపోవడం వలన గత నాలుగు సంవత్సరాలుగా ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఈ రైల్వే లైన్ లో ఎక్స్ ప్రెస్ రైళ్ళు నడుస్తున్నా ఆ రైళ్లకు రిజర్వేషన్ కావాలన్నా, తత్కాల్ టికెట్లు కావాలన్నా ఈ ప్రాంత ప్రజలు ఖమ్మం కొత్తగూడెం డోర్నకల్ రైల్వే స్టేషన్లకు వెళ్లి రిజర్వేషన్ చేయించుకుని వచ్చి మళ్లీ కారేపల్లి లో రైలు ఎక్కాల్సిన దుస్థితి నెలకొని ఉండేది. దీనితో ఈ విషయమై రైల్వే అధికారులకు పలుసార్లు మొరపెట్టుకోగా ఎట్టకేలకు రైల్వే అధికారులు శనివారం నుండి రిజర్వేషన్ కౌంటర్ ను పునరుద్ధరించారు. రిజర్వేషన్ కౌంటర్ ను పునరుద్ధరించినందుకు రైల్వే అధికారులకు సహకరించిన ప్రజాప్రతినిధులకు సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ రైల్వే లైన్ లో రద్దు చేసిన మిగతా రైళ్లను కూడా పునరుద్ధరించి డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు వరకు గల అన్ని రైల్వే స్టేషన్లలో అన్ని రైళ్లకు హాల్టింగు ఇవ్వాలని సామాజిక కార్యకర్త సురేందర్ రెడ్డి రైల్వే అధికారులను కోరారు...

### బాధిత కుటుంబానికి బియ్యం అందజేత..

*హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:*

మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన మాతంగి కీర్తన ఇటీవల అనారోగ్యకారణాలతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, బూరుగడ్డ మాజీసర్పంచ్ అరుణ్‌కుమార్ దేశ్ముఖ్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి 50 కేజీల బియ్యం అందజేశారు. కీర్తన చిన్న వయసులో చనిపోవడం చాలా బాధాకరమని కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు . ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని



*కల్లూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

కల్లూరు ప్రభుత్వ వైద్యశాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కళావతి భాయి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కల్లూరు ప్రభుత్వాసుపత్రిలో సాధారణ కాప్పుల సంఖ్య పెంచాలని కల్లూరు ప్రభుత్వ వైద్యాధికారి నవ్యకాంత్‌కు సూచించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, రికార్డుల పరిశీలన, హాజరు పట్టిక, వ్యాక్సి న్‌గది, నిర్వహణ, ల్యాబ్ పరిశీలన, మందుల గది, రికార్డుల నిల్వలను పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు రామారావు, ఆరోగ్య విస్తరణ అధికారి సత్యనారాయణ, డివిజనల్ జనన మరణ ధృవీకరణ అధికారి ఛార్లెస్, జూనియర్ అసిస్టెంట్ రవి, ఫార్మసిస్ట్ అనూష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారుల పొలంబాట



*కల్లూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పెద్దకోరుకొండి విద్యుత్ శాఖ అధికారి శీలం రామిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం తెలగవరం గ్రామంలో విద్యుత్ శాఖ పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్‌ను పొదుపుగా వాడాలని, వృధా చేయవద్దని, పొదుపుగా వాడితే రాబోయే రోజులకు ఉపయోగకరంగా ఉంటుందని, వృధా చేస్తే భవిష్యత్‌కు నష్టంగా ఉంటుందని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హరీష్, ఎఎల్ఎం, జేఎల్ఎంలు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జవహర్ లాల్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



*సత్తుపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీ కు చెందిన యర్ర జవహర్ లాల్ ఇటీవల అనారోగ్యానికి గురికాగా మరియు వారి కుమారుడైన యర్ర భట్టి విక్రమార్క ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా శనివారం వారి నివాసానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, చల్లగుండ్ల నరసింహారావు కాంగ్రెస్ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

## మిరపకు గిట్టుబాటు ధర కల్పించాలి



*తల్లాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

మిరపకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు అయినాల రామలింగేశ్వరరావు అన్నారు. మండలంలో పలు చోట్ల తెలంగాణ రైతు సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో శనివారం మిర్చి కల్లాల వద్ద రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఎకరం మిర్చి పండించడానికి సొంత భూమి ఉంటే రూ. 2,50,000లకు పైగా ఖర్చు అవుతుందని, కౌలు రైతులకు అదనంగా కౌలు ఉంటుందని అనేక ప్రకృతి వైపరీత్యాలు, చీడ పీడలను తట్టుకుని ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం వెంటనే మిర్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 18న కలెక్టర్ ఆఫీస్ ఖమ్మం వద్ద జరిగే ధర్నాలో మిరప రైతులను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్‌రావు, పులి వెంకట నర్స య్య, కొమ్మినేని వెంకటేశ్వరరావు, సూద హనుమంతరావు, చెన్ను భాస్కర్, పిన్ని వీరయ్య, గోవిందు వీరయ్య, గోవిందు శ్రీను, గోవిందు నర్స య్య, మాగం వెంకటేశ్వర్లు, సుంకర నర్స య్య తదితరులు పాల్గొన్నారు.

## తాండ్ర వినోదరావును కలిసిన మండల నాయకులు



*తల్లాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా బిజేపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోదరావును నాయకులు శనివారం ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు, మండల నాయకులు రాయల రమేష్, పులి వెంకటేశ్వరరావు, ఆవుల వేణు, చౌడ నాగేశ్వరరావు, కటికి నరసింహారావు, మంగరాయ రామకృష్ణ తదితరులున్నారు.

## వికలాంగుణ్ణి ఆదుకున్న" మధు బాబు టీం"

*సత్తుపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

దిక్కు మొక్కులేని ఊరు వాడ తెలియని వికలాంగుడైన ఓ బిచ్చగాడిని కాంగ్రెస్ నాయకుడు మధుమోహన్ రెడ్డి టీం సభ్యులు అక్కున చేర్చుకొని



నడవడానికి ఓ స్టాండ్ ను అందించి పలువురు చేత టీంసభ్యులు శభాష్ అనిపించుకున్నారు. మండలంలోని గంగారం గ్రామంలో వికలాంగుడైన బిచ్చగాడు ఇంటింట తిరుగుతూ బిక్షమెత్తుకుంటూ జీవిస్తున్నాడు. ఇటీవల కాలంలో లారీ యాక్సిడెంట్లో కాలు పూర్తిగా ఇరగటంతో తొలగించడం జరిగింది. దిక్కు లేని ఈ వికలాంగుడు నడవలేని పరిస్థితిని గమనించిన గ్రామస్తులు ఓ స్టాండ్ ని అందించగా, ఈ స్టాండ్ సైతం పూర్తిగా పాడైపోవడంతో, నడవలేని స్థితిలో ఉన్న ఈ బిచ్చగాడిని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు దాసరి మధుమోహన్ రెడ్డి సభ్యులు గమనించి ఆయనకు తెలియజేశారు. స్పందించిన దాసరి వెంకటరామిరెడ్డి ( చిట్టి నాయన ) వారి తనయుడు మధుబాబు అతనికి నడిచేందుకు వీలుగా నూతన స్టాండ్ పంపించడంతో వికలాంగుడికి శనివారం మధుబాబు టీం సభ్యులు అందించటంతో పలువురు అభినందించారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## మంత్రి పొంగులేటిని కలిసిన ఎమ్మెల్యే...



*సత్తుపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డిని, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ శనివారం హైదరాబాదులో సచివాలయంలో మంత్రి చాంబర్లో కలుసుకున్నారు. అనంతరం ఆమె సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురామిరెడ్డి తో చర్చించడం జరిగింది. అందుకు వారిద్దరూ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే మట్ట రాగమయి తెలిపారు. మైనార్టీ సెక్రటరీనీ కలిసి నఎమ్మెల్యే : హైదరాబాద్ సచివాలయంలో మైనారిటీ సంక్షేమ ప్రధాన కార్యదర్శి తాఫ్సిర్ ఇక్బాల్ ( ఐపీఎస్) ను శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని మైనార్టీ స్కూలు డెవలప్మెంట్, మైనారిటీల సామాజిక ఆర్థిక అభివృద్ధి, మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం విద్యాపరమైన రాయితీలకు నిధులు కేటాయించాలని, తదితర అంశాలను సెక్రటరీ ఇక్బాల్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. వెంట కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి మల్లూరు దిలీప్ లుఉన్నారు

## సత్తుపల్లిలో సంత్ సేవాలాల్ వేడుకలు...



*. సత్తుపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ సమీపంలో శ్రీ మెట్ట ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ " జయంతి ఉత్స వాలు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ చిత్రపటానికిరాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ విజయకుమార్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనుల అభ్యున్నత కోసం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని సందర్భంగా డాక్టర్ దయానంద్ గుర్తు చేశారు.

ఈ కార్యక్రమం లో సత్తుపల్లి తిలీది చైర్మన్ దోమ ఆనంద్ బాబు జాతీయబీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహా రావు,మాజీ కౌన్సి లర్స్ నాగుల్ మీరా, దూదిపాల రాంబాబు కంటే నాగలక్ష్మి, కమల్ పాషా, మానుకోట ప్రసాద్,నరేంద్ర రెడ్డి, వినుకొండ కృష్ణ, టోపీ శ్రీను, భాస్కర్, పొట్లపల్లి వెంకటేశ్వర రావు మరియు సంత్ శ్రీ సేవాలాల్ బంజారా సంఘం బి నరసింహా ఆ సంఘ నాయకులు,మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఒలింపియాడ్‌లో గ్లోబల్ రెయిన్ బో విద్యార్థుల ప్రభంజనం





కూసుమంచి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) : కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ బో స్కూల్ విద్యార్థులు ఒలింపియాడ్ లో ప్రభంజనం సృష్టించారు. జిల్లా,రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి సత్తా చాటారు. ఒక్కరు ఇద్దరు కాదు ఏకంగా 17 మంది విజయదుందుభి మోగించారు. సైన్స్, మ్యాథ్స్ పరీక్షలో ప్రతిభ కనబరిచారు. శనివారం వరంగల్ కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ విసి కే ప్రతాప్ రెడ్డి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టణ విద్యార్థులతో పోటీ పడుతున్నారన్నారు. విద్యార్థులను ఆ విధంగా తర్ఫీదు నిచ్చిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఉజ్వల్ రెడ్డి ఐదవ తరగతి, విరాట్ ఐదో తరగతి, లీలార్ధన్ మూడవ తరగతి, లక్ష్మీ చైత్ర ఐదో తరగతి, కృష్ణ ఆదిత్య, భారీ వాసవి నాలుగో తరగతి, ఆరాధ్య ఆరో తరగతి, బిందు ఎనిమిదో తరగతి, ఎస్.కె ముహసిన్ కౌసర్ ఏడవ తరగతి, సాహితీ ఆరో తరగతి.. సైన్స్ లో ప్రతిభ చాటారు. గణితంలో నిహారిక మూడో తరగతి, హారిక ఏడవ తరగతి, శరణ్య ఆరవ తరగతి, వాసవి దేవి ఎనిమిదో తరగతి, అక్షయ 9వ తరగతి, యశస్విని ఏడో తరగతి, హారిక నాలుగో తరగతి, విద్యార్థులంతా జిల్లా, రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ మహమ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ... ఒలింపియాడ్‌లు విద్యార్థులను విమర్శనాత్మకంగా ఆలోచించేలా చేస్తాయన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాల పరిమితులకు మించి అన్వేషించడానికి ప్రోత్సహిస్తాయన్నారు. ఒలింపియాడ్ పరీక్షలలో విజయం సాధించడం వల్ల విద్యార్థి ఆత్మవిశ్వాసం గణనీయంగా పెరుగుతుందన్నారు. అవార్డులు, సర్టిఫికెట్లు అందించడంతో ఈ గుర్తింపు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించడానికి,కొత్త సవాళ్లను స్వీకరించడానికి ప్రోత్సహిస్తుందన్నారు. అభ్యాసం, వ్యక్తిగత వృద్ధి పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తుందన్నారు. గణితం, సైన్స్ భాషలు వంటి అంశాలపై ఉత్సుకత , మక్కువను రేకెత్తిస్తాయన్నారు. సవాలుతో కూడిన సమస్యలను పరిష్కరించడంలో,కొత్త భావనలను కనుగొనడంలో ఉత్సాహం ఈ రంగాలపై జీవితాంతం ఆసక్తిని రేకెత్తిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రశంస పత్రాలు పొందిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి: రమేష్



కూసుమంచి, (ప్రభాతవార్త) : కూసుమంచి ఆరుగాలం శ్రమించి పంటను పండించిన రైతుకు శ్రమకు తగిన ఫలితం రాకపోగా, పంట పెట్టుబడులు కోసం తీసుకొచ్చిన అప్పులు తీరే పరిస్థితి లేదని, వెంటనే ప్రభుత్వాలు స్పందించి క్వింటా మిర్చి కి రూ.25 వేలు మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పోచారం, ముత్యాల గూడెం గ్రామాలలో మిర్చి రైతుల పంట కల్లాల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు ఎకరా మిర్చి పంట పండించడానికి సుమారు రూ.2.5 నుండి రూ .3.5 లక్షల వరకు పెట్టుబడి అవుతుందని దీనికి తగ్గట్టుగా పంట కూడా దిగుబడి అంతంత గానే ఉందని, పండించిన మిర్చి పంటను గ్రామాలు నుండి ఖమ్మం మార్కెట్ కి తీసుకెళ్తే అక్కడ ధర లేక రైతులు తీవ్రమైన నష్టం జరుగుతుందని, దళారుల చేతులో పడి రైతులు తీవ్రమైన నష్టం జరుగుతుందని క్వింటాళ్ల రూ.10 నుంచి 12 వేలు ధర పలుకుతుందని, ఈ ధరతో మిర్చి రైతులకు అప్పులు కూడా తీర్చే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వమే మిర్చిని నా ఫైడ్ మార్క్ ఫైడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, క్వింటాళ్ల మిర్చికి రూ .25వేలు మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. ఖమ్మం లో మిర్చి బోర్డ్ ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మిర్చి రైతుల సమస్యల పరిష్కరించాలని పండించిన పంటకు సరియైన మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించాలని కోరుతూ.. ఈ నెల 18న ఖమ్మం మార్కెట్ వద్ద మహా ధర్నా ఉందని,అత్యధిక సంఖ్యలో రైతులు పాల్గొని మహా ధర్నాను విజయవంతం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాజశేఖర్, బిక్కసాని గంగాధర్, జిల్లా నాయకులు మల్లెల సన్మాతరావు, చిట్టూరి వెంకన్న, నాయకులు అబ్బులు, రంగా ,చారి, ఉప్పయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, నరేష్, ఉడుగు వెంకన్న, బాబు, మహిళ రైతులు చిట్టూరి విజయలక్ష్మి, తాటికొండ నీలిమ, చిట్టూరి గీత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



కూసుమంచి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) : గంగబండతండ గ్రామం లో శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 286 వ జయింతి బోగ్ బండరో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో సేవలాల్ మహారాజ్ బంజారా జాతి అభ్యున్నతి కోసం సేవాలాల్ మహారాజ్ చేసిన బోధనలు, గొప్పతనం గురించి బంజర నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బానోతు కిషన్ నాయక్, వద్య సొమ్లా నాయక్, వద్య సైదులు, వద్య జగిత్యానాయక్, వద్య నాగేశ్వరరావు, బానోతు శ్రీను, బానోతు చాంప్లా, బానోతు రంగులాల్, వద్య సైదులు, వద్య లక్పతి, బానోతు మోతిలాల్, వద్య వెంకటేష్, వద్య రవిందర్, వద్య హరి, వద్య మల్సుర్, బదావత్ వెంకన్న, కిషోర్, సాయి, హలవత్ సత్య నారాయణ పాల్గొన్నారు.



## భట్టి సారు నా బాధ కొంచెం వినండి సారు.

## పుట్టుకతోటే మూగ చెవుడు నా పింఛను ఆపేశారు.

## వైద్యుల బాధ్యతరాహిత్యం వలన అభాగ్యు డికి అన్యాయం.

ముదిగొండ ప్రభాతవార్త ఫిబ్రవరి 15.




భట్టి సారు నేను పుట్టుకతోనే మూగ, చెవిటి వాడిని నాకు వచ్చే పెన్షన్ రాకుండా పోయింది. నా పేరు దొండ నరసింహారావు (31) బాణాపురం గ్రామం ముదిగొండ మండలం మా నాన్న చిన్నప్పుడే చనిపోయాడు. నాకు ఇద్దరు ఆడపిల్లలు అంటూ ఒక నిరుపేద వికలాంగుడు తన బాధను వినిపిస్తున్నాడు. భట్టి సారు ఆదివారం వస్తున్నాడని తెలిసి తన బాధను చెప్పుకోవడానికి అవకాశం ఉంటుందో ఉండదో ఆందోళన పడుతున్నాడు. వైకల్యం ఉండి ఏమాత్రం బాధపడకుండా నిరుత్సాహ పడకుండా తమ ఇద్దరు ఆడపిల్లలను తన భార్యను తనకు వచ్చే వంద రూపాయల కూలీలోనే దీనమైన పరిస్థితుల్లో జీవనం కొనసాగిస్తున్న దొండా నరసింహారావు. ఎటువంటి వైకల్యం లేకుండానే పెన్షన్ తీసుకుంటున్న ఈ ఈ సమాజంలో పుట్టకతోనే వైకల్యం ఉండి పెన్షన్ రాకపోవడం చాలా దురదృష్టం మధిర నియోజకవర్గ అభివృద్ధి పదార్థం పేదలకు ఎప్పుడు తన వాలుగా ఆలోచన చేసే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ అభాగ్యుడి కష్టాన్ని విని విముక్తి కలిగిస్తాడని మండల ప్రజలు గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



నేలకొండపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: శంకరగిరితండా గ్రామం నందు శనివారం బంజారాల ఆరాధ్య ధైవమైన సద్గురు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను బంజారాలు అత్యంత భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. బంజారాల అభివృద్దికి సేవాలాల్ మహరాజ్ చేసిన కృషిని పలువురు బంజారాల నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బంజారాల గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జేఇఇ ఎంఇటికు అర్హత సాధించిన బోదులబండ విద్యార్థి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:



బోదులబండ గ్రామంకు చెందిన విద్యార్థి షేక్.అజీమ్ జేఇఇ ఎంఏటికు అర్హత సాధించారు. హైదరాబాద్ లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బార క్స్ బాయ్స్ జూనియర్ కళాశాలలో చదువుతున్న షేక్.అజీమ్ 2025 జేఇఇ మెయిన్స్ పరీక్షల్లో అర్హత పొందడం పట్ల ఆమైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల సెక్రటరీ మెహమ్మద్ ఫహిముద్దీన్ ఖురేషి హర్షం ప్రకటిస్తూ అభినందించారు. తమ కుమారుడు షేక్.అజీమ్ జేఇఇ ఎంఇటికు అర్హత సాధించడం పట్ల ఆవిద్యార్థి తల్లిదండ్రులు అనందోత్సవాలను వ్యక్తం చేసారు.

## కవితను కల్సి జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దంపతులు



నేలకొండపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా శనివారం ఖమ్మం లోని బిఆర్ఎస్ ఆఫీస్‌లో కల్వకుంట్ల కవితను జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, రేణుబాబు దంపతులు కల్సి శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి

రాజాపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన గీత కార్మికుడు పాల సిద్ధులు గౌడ్ శనివారం ఉదయం తాటి చెట్టు పైనుండి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎప్పటిలాగే కల్లు గీసేందుకు చెట్టు ఎక్కిన పాల సిద్ధులు గౌడ్ ప్రమాదవశాత్తు జారీ చెట్టుపైనుండి కిందపడ్డాడు. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. పాల సిద్దులు గౌడ్ కు భార్య స్వాతి, ఇద్దరు కుమార్తెలు సిర, భావ్య, కుమారుడు రుద్ర గౌడ్ లు ఉన్నారు.

# బీసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదు

**బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్**

**సబ్‌జైలులో ఉన్న బీఆర్ఎస్ నేత పరామర్శ**

**పగడాల నాగరాజు దంపతులను పరామర్శించిన కవిత**

**కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ఘాటు వ్యాఖ్యలు**

**ఖమ్మం పర్యటనలో ఎమ్మెల్సీ కవిత విమర్శనాస్త్రాలు**

ఖమ్మం, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త):

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఖమ్మం పర్యటన బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపారు. గత కొంత







కాలంగా స్తబ్దత ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు ఆ పార్టీ నేతల్లో ఖమ్మం పర్యటనకు వచ్చేసిన కల్వకుంట్ల కవిత పర్యటన ఆ పార్టీలో ఉత్సాహాన్ని నింపారు. శనివారం ఖమ్మంకు చేరుకున్న కవిత ఖమ్మం సబ్ జైలుకు చేరుకొని సబ్ జైలులో ఉన్న బీఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్‌ను పరామర్శించారు. కేసీఆర్ కుటుంబం బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడాల్సిన అవసరం లేదని ఆయనకు భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని పదవులు ప్రభుత్వం శాశ్వతం కావని అది గుర్తుంచుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీఆర్ఎస్ కార్యకర్తలను నాయకులను టార్గెట్‌గా చేసుకొని అక్రమ కేసులు బనాయిస్తే సహించబోమని ప్రజాక్షేత్రంలో నిలబడి ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని హెచ్చరించారు. అనంతరం ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆయన భార్య కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య దంపతులను ఆమె పరామర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని ఇటువంటి అక్రమ కేసులను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఈ ప్రభుత్వానికి పతనం మొదలైందని ఘాటుగా విమర్శించారు. ఎవరూ అధైర్యపడవద్దని కేసీఆర్ కుటుంబం బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రతి కార్యకర్త మొక్కవోని దీక్షతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం బీఆర్ఎస్ తెలంగాణ భవన్‌కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన సేవాలాల్ జయంతి ఉత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యకర్తలు ఉద్దేశించి ఉత్సాహంగా ప్రసంగించారు. కార్యకర్తల్లో జోష్‌ని నింపారు. పార్టీ శ్రేణులు, నేతల్లో భరోసా కల్పించి పార్టీకి వెన్నుదన్నుగా ఉండాలని ఆమె సూచించారు. తదనంతరం ఖమ్మం బైపాస్ రోడ్‌లో సప్తపది ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె పాల్గొని ప్రభుత్వ పనితీరుపై విమర్శనాస్త్రాలు సంధించారు. బీసీలకు న్యాయబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన కులగణన తప్పుల తడకగా మారిందని అన్ని కులాలు రిజర్వేషన్ల కోసం కోట్లాడుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చికటి గదిలో కూర్చొని వారికి తోచిన రిజర్వేషన్లు కల్పించడం బాధకరమన్నారు. బీసీల ఆత్మగౌరవం కోసం వారి ఉనికి కోసం అనేక దశాద్దాలుగా క్షేత్రస్థాయిలో పోరాటం నిర్వహిస్తుంటే వారి ఆశయాలపై వారి ఆకాంక్షలపై నీళ్లు చల్లుతూ 46శాతం రిజర్వేషన్లు అంటూ తప్పుడు విధానాలను తెరపైకి తీసుకువస్తున్నారని దుయ్యపట్టారు. బీసీల ఆకాంక్షకు అనుగుణంగా 50 నుంచి 56శాతానికి బీసీ రిజర్వేషన్లు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రీకుల సర్వేలో బీసీలకు సముచిత స్థానం దక్కేలా రిజర్వేషన్లు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఏ



ప్రాతిపదికన 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామి ఇచ్చారో చేసిన తప్పుకు క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. బీసీలకు మొత్తం కలిపి 56శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆమె ప్రతిపాదించారు. కులాల వారీగా జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించకపోతే ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని దుయ్యబట్టారు. సామాజిక దృక్పదంతో తెలంగాణ జాగృతి సంస్థ పనిచేస్తుందని తెలిపారు. జాగృతి పోరాటాల వల్లనే ఆసెంబ్లీ మహా అంబేద్కర్ విగ్రహాం ఏర్పాటు, బతుకమ్మ పండుగ రాష్ట్ర హోదా సాధ్యమైందని గుర్తు చేశారు. కల్వకుంట్ల కవిత పర్యటన బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు బానోత్ మదన్‌లాల్, బానోత్ హరిప్రియ, మాజీ జెడ్పి చైర్మన్లు లింగాల కమల్‌రాజు, దుండిగల రాజేందర్, గుండాల కృష్ణ (ఆర్‌జెసి), బొమ్మెర రాంమూర్తి, శేషగిరిరావు, ఆశోక్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు

భద్రాచలం, (ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని గిరిజన భవనంలో ఏర్పాటుచేసిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం భద్రాచలం ఆధ్వర్యంలో భోగ బండారో వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్డీవో దామోదర్‌రావుకు, ముఖ్య అతిథులకు కమిటీ సభ్యులు బంజారా సాంప్రదాయపరకారం ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారో, వింతీ కార్యక్రమం బంజారా సోదరుల సమక్షంలో ప్రతిజ్ఞ చేసిన అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ ... లంబాడీలు దేవుడిగా భావించి సంతసేవాలాలును కొలుస్తారని, సేవాలాల్ జంతుబలికి తీవ్ర వ్యతిరేకి అని, తల్లిదండ్రులను మహిళలను గౌరవించాలని ప్రజలకు ఆయన బోధించారు. ప్రకృతిని వన్యప్రాణులను పరిరక్షించడం ద్వారా మానవజన్మ సార్ధకత చేకూర్చుకోవాలని సూచించేవారని, ఒక సంఘసంస్కర్త, ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షకుడు, జాతి ఉద్దారకుడు, భారతదేశంలో 10 కోట్ల కు పైచిలుకు జనాభా కలిగిన బంజారాలు ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్నారని అన్నారు. అనంతరం గిరిజన సాంప్రదాయ నృత్యమైన బంజారా డాన్స్ ను, పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యాలను వారు తిలకించి ఆనందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఒ ఏవో గనియ, దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్, ఏటీడీవో అశోక్, బంజారా సంఘం నాయకులు బన్సీలాల్, కృష్ణ, గోవింద్, రంగ, బాలియా, హరిచంద్ర నాయక్, రాముడు, వీరన్న, శ్వేత, రంజిత్, ఎల్ వెంకటేశ్వర్లు, బి వెంకటేశ్వర్లు, మాలోత్ కీమా, భూక్య సాయి కౌశిక్, దేవా, రవి, మోహన్లాల్, తార చంద్, నాగులు, బి వీరన్న, బిక్ష, బాలు, సరియా, వీరు నాయక్, మదర్, రాంబాబు, చిన్న అర్జీ, సింధు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బంజారా సోదరులు, సోదరీమణులు, విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛంద సంస్థల సేవలు శ్లాఘనీయం

**-1075 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళ పంచడం అభినందనీయం**

**-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం, ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, (ప్రభాతవార్త :

ప్రపంచంలో అన్ని జీవరాశుల కంటే ఉత్తమమైనది మానవ జన్మని, అందులో ముఖ్యమైనది సర్వేంద్రియానం నయనం ప్రధాన మైనవని, ప్రపంచాన్ని చూసేది అంచనా వేసేది కళ్ళతోనే కాబట్టి నిరుపేదలైన గిరిజనులకు ప్రపంచాన్ని చూసేటట్లు సేవలందిస్తున్న లైన్స్ క్లబ్, రెడ్ క్రాస్, మారుతి నర్సింగ్ కళాశాల సభ్యులకు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం భద్రాచలంలోని మారుతి నర్సింగ్ కళాశాల ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్స శిబిరం ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నిరుపేదలైన గిరిజనులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయించి దానికి తగ్గట్లు సౌకర్యాలు కల్పించడం చాలా సంతోషకరమని, మానవసేవే మాధవసేవ అన్న సూక్తిని మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు మరియు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు వారికి లైన్స్ క్లబ్ సభ్యులు సహకారం అందించడంతో మారుమూల ప్రాంత 150 గిరిజన గ్రామాలలో తిరిగి కంటి సమస్యతో బాధ పడుతున్న వారిని గుర్తించి వారికి కంటి పరీక్షలు చేసి చూపు తెప్పించి ప్రపంచాన్ని చూసే విధంగ కృషి చేస్తున్న సభ్యులను గిరిజనులు జీవితాంతం తలుచుకుంటారని అన్నారు. మారుతి నర్సింగ్ కాలేజీలో చదువుతున్న విద్యార్థినిలు చదువుతోపాటు ఇటువంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని గిరిజనులకు సేవలందించాలని అన్నారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గం సభ్యుడు ఇవి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ ఆరో తారీకు నుండి ఫిబ్రవరి 15వ తారీకు వరకు అనగా 102 రోజులలో 26 క్యాంపులు ఏర్పాటు చేసి 1075 మంది నిరుపేద గిరిజనులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి రెడ్ క్రాస్ సొసైటీ వారి సొంత ఖర్చులతో హైదరాబాద్ కంటి ఆపరేషన్లు చేయించి తిరిగి వారి గమ్యస్థానాలకు జరిగిందని అన్నారు. అనంతరం డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు మాట్లాడుతూ కార్యక్రమానికి ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమం విజయవంతం అవ్వడానికి అహర్నిశలు సేవలందించిన లైన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కళాశాల ఫ్యాకల్టీలు, విద్యార్థినిలకు మరియు వాలంటీర్లకు అభినందిస్తూ ఎటువంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని గిరిజనులకు మరిన్ని సేవలు అందించాలని అన్నారు. అదేవిధంగా ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అవ్వడానికి కృషిచేసిన డైరెక్టర్లకు, మారుతి నర్సింగ్ కళాశాల ఫ్యాకల్టీలకు, ఇబ్బందికి, విద్యార్థినిలకు ప్రోత్సాహకాలు అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏ డి ఎం హెచ్ ఓ చైతన్య, రెడ్ క్రాస్ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు సూర్యనారాయణ, సిద్ధులు, సంజీవరావు, శ్రీనివాసరెడ్డి, కామేశ్వరరావు, వెంకట పుల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

